

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE

College for Practical Exposure

MEC / CEC

B.Com / BBA

Coming soon @ Ameerpet

Beside Sarathi Studios

www.corporatecommerce.in



CA. China Masthan T

94188 66666



సంపుటి : 23 | సంచిక : 300 | ది. 28-1-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ప్రతి ఇంటిలో ఏఐ ప్రొఫెషనల్ ఉండాలి

- ఏఐని ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తోంది
- టెక్నాలజీతో మెరుగ్గా ప్రభుత్వ సేవలు
- అన్ని శాఖల డేటా ఆర్టీజీఎస్‌తో అనుసంధానం
- రియల్ టైమ్‌లో పరిష్కారాలు - త్వరలో వాట్సాప్ గవర్నెన్స్
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు





**అమరావతి,జనవరి 27 (వార్త్రాప్రభ) :** రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో ఒక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రొఫెషనల్ ఉండాలనేదే ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి కుంటుంబంలోనూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను విరివిగా ఉపయోగించుకునేలా ఏఐని రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం సచివాలయంలో ఆర్టీజీఎస్‌పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఒకప్పుడు ఐటీని మనం సొంతం చేసుకున్నామని, ఇప్పుడు ఏఐని పెద్దఎత్తున ఉపయోగించుకుంటే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చున్నారు. ప్రభుత్వంలో టెక్నాలజీని ఉపయోగించుకోవడం వల్ల పనితీరు మెరుగవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించ గలుగుతామని, సత్ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు ఏ విధంగా చేరుతున్నాయి, ఎక్కడైనా లోపాలున్నాయా... ఉంటే ఎందుకున్నాయి, దానికి పరిష్కార మార్గాలేమిటి అనేవి రియల్ టైమ్ లో విశ్లేషించాలన్నారు.

**15 శాతం వృద్ధి సాధనే లక్ష్యం..** 15 నుంచి 20 శాతం మధ్య వృద్ధి సాధనే లక్ష్యంగా ప్రభుత్వ శాఖలన్నీ పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని శాఖలు టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుని పనితీరు మెరుగుపరచుకోవడం ద్వారా ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. గూగుల్ సంస్థతో ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, ప్రభుత్వ శాఖలు ఆర్టీజీఎస్‌తో తమ డేటాను అనుసంధానం చేస్తే దాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా విశ్లేషించి ఆయా ప్రభుత్వ శాఖల్లో అమలు చేయదగ్గ విషయాలను గూగుల్ సంస్థ సూచిస్తుందని తెలిపారు.

**త్వరలో వాట్సాప్ గవర్నెన్స్..** వాట్సాప్ గవర్నెన్స్ సేవలు త్వరలోనే ప్రారంభించనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. జనన మరణ ధృవీకరణ పత్రాలు కూడా వాట్సాప్ ద్వారా పౌరులు పొందే సదుపాయం కల్పించాలన్నారు. అయితే ఈ సర్టిఫికెట్ల జారీ ద్వారా ఎలాంటి అపోహలకు విమర్శలకు తావివ్వకుండా పగడ్బంధీగా చేయాలన్నారు.

**వేగంగా డేటా అనుసంధానం :** ప్రభుత్వంలోని అన్ని శాఖల డాటాను అనుసంధానం చేసే ప్రక్రియ వేగంగా నిర్వహిస్తున్నట్లు ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. దినేష్ కుమార్ తెలిపారు. సేకరించిన డేటా ఆధారంగా ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేక ప్రొఫైల్ రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వంలోని 40 శాఖలకు సంబంధించి వివిధ శాఖాధిపతులు, విభాగాధిపతుల వద్ద ఉన్న డేటాను సేకరించి అనుసందిస్థామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ డేటాలో లేకుండా ఉన్న పౌరుల డేటాకు కూడా కొత్తగా సేకరించామని తెలిపారు. ఆధార్ నమోదు చేసుకోని పౌరులను గుర్తించి వారిని వివరాలు కూడా సేకరించామన్నారు. 2024 సెప్టెంబరులో రాష్ట్రంలో మొత్తం 1,67,53,812 మంది హౌస్ హెల్డ్స్ ఉంటే ఆ సంఖ్య జనవరి 2025 నాటికి 1,69,63,228కి పెరిగిందని వివరించారు. అలాగే రాష్ట్ర జనాభా సెప్టెంబరు 2024కు 4,90,83,312 మంది ఉంటే, జనవరి 2025కి 5,12,45,147కు చేరిందన్నారు. 24 లక్షల మంది రాష్ట్రంలోనే ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలస వెళ్లారని అలాంటి వారి డేటాను కూడా సేకరించి వారికి స్థానికంగా అనుసంధానం చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో మొత్తం 1.69 కోట్ల కుటుంబాలకు గాను, 1.39 కోట్ల కుటుంబాలను జియో ట్యాగింగ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి చెందిన సామాజిక ఆస్తుల జియో ట్యాగింగ్ ప్రక్రియ కూడా వేగంగా జరుగుతోందన్నారు. 12,996 పంచాయతీల్లో 12,723 పంచాయతీల నుంచి అక్కడి సామాజిక ఆస్తుల వివరాలు వచ్చాయని, వాటికి జియో ట్యాగింగ్ చేపట్టామన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ముఖ్యమంత్రి కార్యదర్శులు రాజమౌళి, పీఎస్ ప్రద్యుమ్న, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 32 ఏళ్ల తర్వాత అక్కడకు వెళ్లిన సీఎంగా రేవంత్ రికార్డు



**హైదరాబాద్, జనవరి 27 (వార్త్రాప్రభ) :** అంచనాలు పెద్దగా లేని ప్రముఖులకు ఉండే లాభాలే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ కు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విజయం సాధించటం.. పార్టీ అధినాయకత్వం సైతం రేవంత్ మీద నమ్మకం పెట్టుకొని ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టటం వరకు ఒక ప్రహసనం అయితే.. ఆ కుర్చీలో కుదురుకోవటం.. ఒక్కొక్కటిగా తాను చేయాలనుకున్న పనుల్ని చేసుకుంటూ వెళ్లటం అంత సామాన్యమైన విషయం కాదు. ముఖ్యమంత్రి రేవంత్ ఆ దశల్ని ఒక్కొక్కటిగా దాటుకుంటూ ముందుకు వెళుతున్నారు. ఆయన మీదా.. ఆయన పాలన మీద పెద్దగా అంచనాలు లేవు. దీనికి తోడు సీనియర్ కాంగ్రెస్ నేతలు ఎవరి దారి వారిదే అన్నట్లుగా నడుచుకుంటున్న వేళ.. అందరిని ఒక తాటిన తీసుకెళ్లకపోయినా.. ఒకే బాటలో నడుస్తున్న భావన కలిగేలా చేయటమే అతి పెద్ద సవాలు. ఈ విషయంలోనూ రేవంత్ విజయం సాధించారు. ఇప్పుడు తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకునే దిశగా ఆయన అడుగులు పడుతున్నాయి. దావోస్ పర్యటన సందర్భంగా.. అలా వెళ్లి.. ఇలా రావటం.. మహా అయితే కాసిన్ని పెట్టుబడులు తీసుకురావటమే అనుకున్నారు కానీ.. అందుకు భిన్నంగా రికార్డు స్థాయిలో దగ్గరదగ్గర ఒకటిన్నర లక్షల కోట్ల రూపాయిల పెట్టుబడుల్ని ఆకర్షించటం సామాన్యమైన విషయం కాదు. గత ప్రభుత్వంలో షాడో సీఎంగా వ్యవహరించిన కేటీఆర్ సైతం ఈ మార్కు కాదు కదా.. ఇందులో సగం పెట్టుబడుల్ని సైతం సాధించుకొచ్చింది లేదు. ఆ లెక్కన చూస్తే.. సీఎం రేవంత్ ఘన విజయాన్ని సొంతం చేసుకున్నట్లే. ఇటీవల కాలంలో ఆయన తీరు చూస్తే.. నెమ్మది నెమ్మదిగా తనను తాను విస్తరించుకుంటున్న వైనం కనిపిస్తుంది. గత ముఖ్యమంత్రి మాదిరి పరిమిత కార్యక్రమాలకు హాజరు కావటం.. ప్రజలకు అందుబాటులో లేకుండా ఉండటం లాంటి తీరుకు భిన్నంగా అందరికి హ్యాండీగా ఉండే ముఖ్యమంత్రిగా తన ఇమేజ్ ను పెంచుకుంటున్నారు. రిపబ్లిక్ డే వేళ.. పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఆయన.. అదే సమయంలోజూబ్లీహిల్స్ లోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఇక్కడ ఆసక్తికర అంశం ఏమంటే.. దాదాపు 32 ఏళ్ల తర్వాత ఈ వర్సిటీలో అడుగు పెట్టిన మొదటి ముఖ్యమంత్రిగా రేవంత్ రికార్డును క్రియేట్ చేవారు. గతంలో మాజీ ప్రధానమంత్రి దివంగత పీవీ నరసింహారావు.. దివంగత మాజీ సీఎం కోట్ల విజయభాస్కర్ రెడ్డిలు మాత్రమే సందర్శించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ మాత్రమే హాజరైంది. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయం కొండపై 15 అడుగుల ఎత్తులో నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించటంతో పాటు.. రూ.30 కోట్లతో ఏర్పాటు చేస్తున్న డిజిటల్ రిసోర్స్ సెంటర్ పనుల్ని ప్రారంభించారు. దీంతో పాటు మరిన్ని పనుల్ని ప్రారంభించిన ఆయన.. వర్సిటీకి సంబంధించిన రూ.500 కోట్ల ఆస్తులు ఇంకా ఏపీలోనే ఉన్నట్లుగా గుర్తు చేసుకోవటం చూస్తే.. ముఖ్యమంత్రి రేవంత్ ఏ విషయాన్ని వదిలి పెట్టేలా లేరన్న అభిప్రాయం కలుగక మానదు.

## సులభతర వాణిజ్యంలో ఏపి మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయండి : సిఎస్



**అమరావతి,జనవరి 27 (వార్త్రాప్రభ) :** సులభతర వాణిజ్యం విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గత పదేళ్ళలో ఎక్కువ పర్యాయాలు దేశంలో మొదటి స్థానంలో నిలవడం జరిగిందని ఆస్థానాన్ని నిలబెట్టుకు నేందుకు సంబంధిత శాఖలు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు.రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై సోమవారం రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల అధికారుల తో సమీక్షించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్ అనేది ప్రపంచ బ్యాంక్ గ్రూప్ స్థాపించిన ర్యాంకింగ్ వ్యవస్థని వ్యాపారాలకు మెరుగైన,సాధారణంగా సరళమైన, నిబంధనలు అందుబాటులో ఉంటే సులభతర వాణిజ్యానికి అవకాశం ఉంటుందని తెలిపారు.2024లో పరిశ్రమ మరియు అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం నేతృత్వంలోని వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక 2024 ద్వారా వ్యాపారం చేయడంలో సౌలభ్యాన్ని పెంచ డంపై భారతదేశం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. సులభతర వాణిజ్య విధానంతో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించేం దుకు అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆదిశగా ఆయా శాఖలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంశంలో ప్రత్యేక దృష్టి సారించి ఎపిని మొదటి స్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈజ్ ఆప్ డూయింగ్ బిజినెస్ అంశంలో ముఖ్యమంత్రి వర్యులు ప్రత్యేక దృష్టి పెట్టి ఎపికి ఉన్న మొదటి స్థానాన్ని నిలబెట్టుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేస్తున్న నేపథ్యంలో దీనిపై సంబంధిత శాఖలు ప్రత్యేక శ్రద్ధ వహించి ఎపిని అగ్రగామిగా నిలపాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం బిసినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్ 2024కు సంబంధించి ఫిబ్రవరి 15 తుది గడువుగా పెట్టిందని కావున ఈనెల 10వతేదీ లోగా సంబంధిత శాఖలు ఈజ్ ఆఫ్ డూయిం గ్ బిజినెస్ కు సంబంధించిన కంప్లయెన్స్ ప్రక్రియను పూర్తి చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.


IN THE COURT OF THE HON'BLE 1ST ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA

I.A. No. 351/2022, I.A. No. 52/2023, I.A. No. 53/2023, I.A. No. 54/2023

In

O.S. No. 199/2022

Between :-

Bathina Jhansi ... Plaintiff

And

Madhu Venkata Subbaiah & Others ... Defendants

To

1. Jannu Porva Lakshmi, W/o. Venkateswara Rao, Age : 59 Years, R/o. D.No. 8/315-9-10, Santhi Nagar, Gudivada - 521 301. ... (D2 Cum R2)
2. Konakalla Madhavi, W/o. Venkata Durga Prasad, Age : 47 Years, R/o. D.No. 5/84-23, Valivarthipadu Road, Gudivada - 521301. ... (D4 Cum R4)
3. Ummidi Samrajyam, W/o. Late Sambasiva Rao, Age : 67 Years, R/o. Enikepadu - 521108. ... (D7 Cum R7)
4. Aradyula Veeramma, W/o. Chalapathi Rao, Age : 48 Years, R/o. Enikepadu - 521 108. ... (D10 Cum R10)
5. Goriparthi Usharani, W/o. Reddiyya, Age : 41 Years, R/o. Enikepadu - 521 108. ... (D12 Cum R12)

**O.S. No. 199/2022 In I.A. No. 52/2023 Only**

6. Tankasala Subba Rao, S/o. Rama Swamy, Age : 67 Years, R/o. D.No. 8-61/2, Tankasala Veedhi, Enikepadu - 521108, Vijayawada Rural Mandal, NTR Dist. ... (R-13)
7. Tunuguntla Rama Sai, S/o. Ashok Kumar, Age : 25 Years, R/o. D.No.21-10/3-70, Sri Nagar Colony, Satyanarayana Puram, Vijayawada-520 011. ... (R-14)

పై Number దావాలో మీ హాజరు నిమిత్తం ది. 5-2-2025 తేదీనకు వాయిదా వున్నది. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గంటలకు ప్రతివాదులు అయిన మీరు స్వయంగా కానీ, మీ లాయరు ద్వారా గానీ, సదరు పై Court ఎదుట హాజరు అయి మీకు గల అభ్యంతరములు తెలియజేయగలరు. లేని యడల పరోక్షంగా తీర్మానం జరుగునని తెలియజేయడం అయినది.

**వాయిదా తేది : 5-2-2025**

(శ్రీ Court వారి ఉత్తర్వుల ప్రకారము)

**K. Anna Rao, Advocate**

D.No. 26-26-16, N.R.P. Road, Gandhi Nagar, Vijayawada.

27-1-2025



**CHANGE OF NAME**

I, **CHARUGUNDLA SANTHI (Old Name), W/o. DUPAGUNTLA RAMA KRISHNA**, Resident of Door No.1-3-25-5/8, Appalaswamy Quarry Street, Vidyadhara Puram, Vijayawada, NTR District-520012, A.P. India. I have changed my name as **DUPAGUNTLA SANTHI (New Name), W/o. Dupaguntla Ramakrishna**. Hereafter my name is known as **DUPAGUNTLA SANTHI (New Name), W/o. Dupaguntla Ramakrishna.**


## జూలై నాటికి గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు తరలిస్తాం

- పోలవరం లెఫ్ట్ కెనాల్ పెండింగ్ పనులకు టెండర్లు పూర్తి
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ కు నిధుల కేటాయింపు
- 2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం
- గత ప్రభుత్వం పోలవరం లెఫ్ట్ కెనాల్ సామార్థ్యాన్ని 8,122 క్యూసెక్కులకు తగ్గించి ఉత్తరాంధ్రకు నష్టం చేసింది
- నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ మంత్రి



**విజయవాడ,జనవరి 27 (వార్త్రాప్రభ) :** ఈ ఏడాది జూలై నాటికి పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు తరలించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ధేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఏజెన్సీలు, అధికారులు పనులు చేపట్టాలని ఆదేశించామని జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనుల పురోగతిపై ఆయా శాఖాధికారులతో విజయవాడలోని జలవనరుల శాఖ క్యాంపు కార్యాలయంలో మంత్రి నిమ్మల రామా నాయుడు సోమవారం సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామా నాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తరలించే పోలవరం లెఫ్ట్ కెనాల్ పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ. 1050 కోట్లతో ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది జూలై నాటికి లెఫ్ట్ కెనాల్ పూర్తిచేసి, ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తీసుకెళ్ళాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యాన్ని నెరవేర్చుతామన్నారు. దీంతో ఉత్తరాంధ్ర ప్రజలకు తాగు, సాగు నీటి సమస్యకు చెక్ పెట్టవచ్చన్నారు. అయితే గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో లెఫ్ట్ కెనాల్ పనులను పక్కనపెట్టడంతో పాటు కనీసం ఒక్క తట్ట మట్టి కూడా తవ్వలేదని, నిర్వాసితులకు ఒక్క రూపాయి నష్టపరిహారం కూడా అందించలేదని విమర్శించారు. ఇదంతా ఒకెత్తు అయితే లెఫ్ట్ కెనాల్ పనులు చేపట్టకపోగా, పనులను ప్రీక్లోజర్ చేసి ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. అంతేకాకుండ పోలవరం లెఫ్ట్ కెనాల్ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుండి 8,122 క్యూసెక్కులకు తగ్గిస్తూ ఉత్తరాంధ్ర ప్రయోజనాలకు గండికొట్టిందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఎన్డియే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారం రోజుల్లోనే మొదటి ప్రాధాన్యతగా పోలవరం ప్రాజెక్ట్ ను, రెండో ప్రాధాన్యతగా పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులను పరిశీలించారని మంత్రి నిమ్మల రామానా యుడు గుర్తుచేశారు. గత ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో సైతం ఉత్తరా ంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ కు మన ముఖ్యమంత్రి రూ. 1600 కోట్లను కేటాయించడం హర్షనీయమ న్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి, ఉత్తరాంధ్రకు తాగు, సాగు నీరందించి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకంతో డయాఫ్రంవాల్ విధ్వంశమైందని విమర్శించారు. 990 కోట్ల రూపాయలతో డయా ఫ్రం వాల్ పున:నిర్మాణం చేయాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ప్రాజెక్టు నిర్మాణంలో సమయం వృధా కాకుండా డయా ఫ్రం వాల్ నిర్మాణం ఓదశకు రాగానే సమాంతరంగా ఈసిఆర్ఎఫ్ నిర్మాణం కూడా మొదలుపెడతామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పనులు ఎప్పటికప్పుడు ప్రతి రోజూ ఎంతమేర జరిగాయని తెలుసుకుని దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకునేలా వెబ్సైట్ రూపొందిస్తున్నామని, ఎప్పటికప్పుడు పనుల వివరాలు వెబ్సైట్ లో అప్డేట్ చేస్తామని వివరించారు.

## "వార్తాప్రభ" నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు,జనవరి 27 (వార్త్రాప్రభ) :** 2025 నూతన సంవత్సర "వార్తా ప్రభ" తెలుగు దినపత్రిక క్యాలెండర్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ & తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ ఆధ్వర్యంలో తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, వార్తా ప్రభ తెలుగు దినపత్రిక దినదిన అభివృద్ధి చెందుతూ నూతన వరవడితో వార్తలు రాస్తూ ప్రజాధరణ పొందాలని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేయాలని, సమాజంలో నెలకొన్న అసమానతలు, అవినీతి అక్రమాలను, బయట పెడుతూ నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, నవతెలంగాణ రిపోర్టర్ తాటికొండ సదాశివరావు, మనం రిపోర్టర్ అంకం సురేష్ ఎస్ సిక్స్ రిపోర్టర్ పల్లె ఏకాంతం న్యూస్ ఇండియా పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వీరాంజనేయులు, అక్షర విజేత జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పల్లె దేవేందర్ , బందు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఇళ్లు'పై ప్రభుత్వం కీలక నిర్ణయం - అర్హతా నిబంధనలు ఇవే

- గ్రామీణ ప్రాంతాల్లో 3, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలాలు
- మార్గదర్శకాలు విడుదల చేసిన రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా



**అమరావతి,జనవరి 27 (వార్త్రాప్రభ) :** ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కోసం అధికారుల కమిటీ ఎన్నికల హామీల అమలు దిశగా కూటమి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. 'అందరికీ ఇళ్లు' కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున స్థలాలు ఇచ్చే అంశంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేసారు. అందరికి ఇళ్లు ప్రాతిపదికన కేటాయించిన స్థలాలకు రాష్ట్ర ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందని ఉత్తర్వుల్లో వెల్లడించారు. 10 ఏళ్ల కాలపరిమితితో ఫ్రీ హెూల్డ్ హక్కులను కల్పించేలా ఈ కన్వేయన్స్ డీడ్ ఉంటుందని స్పష్టం చేశారు. రెండేళ్ల లోగా ఇంటి నిర్మాణం చేపట్టాలని సిసోడియా తెలిపారు. జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఉచిత ఇళ్ల పట్టా ఇచ్చేలా విధివిధానాలు రూపొందించారు. ఇంటి పట్టా ఇచ్చిన రెండేళ్ల లోగా ఇంటి నిర్మాణం చేపట్టాల్సి ఉందని తెలిపారు. దారిద్ర్య రేఖ దిగువన ఉన్నకుటుంబాలకు మాత్రమే ఉచిత ఇంటి స్థలం కేటాయించేలా నిర్ణయం తీసుకున్నారు. లబ్దిదారుకు ఏపీలో ఎక్కడా నివాస స్థలం, లేదా సొంత ఇల్లు ఉండకూడదని నిబంధనల్లో ప్రభుత్వం పేర్కొంది. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఏ గృహ నిర్మాణ పథకంలోని లబ్దిదారులు దీనికి అర్హులు కాదని తెలిపింది. సమన్వయం కోసం అధికారుల కమిటీ నియమించినట్లు సిసోడియా తెలిపారు. దీంతో పాటు వివిధ అర్హతా నిబంధనల్ని పేర్కొంటూ మార్గదర్శకాలు జారీ చేసారు. రెవెన్యూ శాఖ మంత్రి చైర్మన్?గా, పురపాలక, హౌసింగ్ మంత్రులు, ఇతర ఉన్నతాధికారులు సభ్యులుగా ఏర్పాటైన కమిటీ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తుందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కోసం కూడా అధికారుల కమిటీని నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.


**పాస్‌పోర్టు పోయినది**

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, సూర్యారావుపేట, విష్ణువర్ధనరావు వీధి, డోరు నెం.29-7-49రు కాపురస్తురాలు పొట్లూరి జనార్ధనమూర్తి గారి భార్య పొట్లూరి విజయలక్ష్మి అను నేను ది.24-01-2025వ తేదీ ఉదయం 9 గంటలకు యాక్టివా బండిపై విజయవాడ వన్‌టౌన్, కెనాల్‌రోడ్డులోని వినాయక గుడి దగ్గరకు వెళ్లి పార్కింగ్ చేసి, గుడిలో దర్శనము చేసుకొని వచ్చియుండగా బండిలో ఉంచిన నా ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.G8129352, హైదరాబాద్‌లో ది.13-03-2008గా జారీచేయబడిన పాసుపోర్టు మరియు కొన్ని కాగితములు పోయినవి. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాసుపోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 9885309099

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ



కాకినాడ,జనవరి 27 (వార్తాప్రభ) : కాకినాడ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్న బిందు మాధవ్ సోమవారం సామర్లకోట కుమార రామ భీమేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. అంతకు ముందు ఆలయానికి చేరుకున్న ఎస్పీ బిందు మాధవ్ కు ఆలయ ఈవో బల్ల నీలకంఠం స్వాగతం పలికారు. అనంతరం భీమేశ్వర స్వామిని,బాలా త్రిపురసుందరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నంది మండపం వద్ద వేద స్వస్తి పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో బిందుమాధవ్ కర్నూల్ నుండి కాకినాడకు ఎస్పీగా బదిలీపై వచ్చారు. పెద్దాపురం డిఎస్పీ శ్రీహరిరాజు,సిఐ కృష్ణ భగవాన్,ట్రాఫిక్ ఎస్.ఐ అడపా గరగారావుకు పాల్గొన్నారు.

# వైసీపీ లో లీడర్ల కంటే లోఫర్లు ఎక్కువ

● దావోస్ పర్యటనలో సీఎం చంద్రబాబు తమ చరిష్మా చాటుకున్నారు ● గతంలో దావోస్ పర్యటనలో జగన్మోహన్ రెడ్డి సాధించిందేమి లేదు

● ఐటీకి రూపురేఖలు ఇచ్చిన దార్శనికు లు సీఎం చంద్రబాబు ● వైసీపీలో పరిస్థితి ఏమిటో విజయ సాయి రెడ్డి రాజీనామానే నిదర్శనం

● త్వరలో చాలా మంది నాయకులు వైసీపీ ని వీడనున్నారు ● ప్రెస్ మీట్ లో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు





మైలవరం,జనవరి 27 (వార్తాప్రభ) : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో లీడర్ల కంటే లోఫర్లు ఎక్కువ అని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాదు అన్నారు. సోమవారం ఆయన మైలవరంలోని తన కార్యాలయంలో స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు దావోస్ పర్యటనపై కొంతమంది వైసీపీ నాయకులు విమర్శ లు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. 74 ఏళ్ల వయసులోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన తో వరల్డ్ ఎకనామిక్ ఫారం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. ఏపీ కి పూర్వవైభవం తీసుకు రావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. వైసీపీ లో పరిస్థితి ఏమిటో విజయసాయిరెడ్డి రాజీనామా చూస్తే అర్థమవుతుందని అన్నారు. రాష్ట్ర ఇమేజ్ ని దెబ్బతీసి, చేతకాని ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న జగన్మోహన్ రెడ్డి తన నియంతృత్వ విధానాలు నచ్చక ఒక్కొక్కరు వైసీపీని వీడుతున్నారని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి నిర్వాకానికి అంధకారంలోకి వెళ్ళిన పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకురావడం కోసం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని వెల్లడించారు. నాడు తెలుగు ప్రజలకు మొదటిసారి ఐటీని పరిచయం చేసి తెలుగువాడి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారనీ, నేడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో భేటీ అయ్యారన్నారు. ప్రపంచంలోనే అత్యంత తలసరి ఆదాయం గల దేశాల్లో మన దేశాన్ని అగ్రగామిగా నిలపాలని పిలుపునివ్వడంతో పాటు తెలుగువారి ప్రతిభను మరోసారి పరిచయం చేసేందుకు చంద్రబాబు కంకణం కట్టుకున్నారని తెలియజేశారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా -6ళీ చలిని సైతం లెక్కచేయ కుండా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి దావోస్ నడి వీధుల్లో సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ పడిన శ్రమ సత్ఫలితాలనిస్తాయ న్నారు. భేటీ అయిన ప్రతీపారిశ్రామికవేత్త తమ ఎగ్జిక్యూటివ్ మెంబర్లతో చర్చించి తప్పకుండా రాష్ట్రానికి వచ్చి పెట్టుబడు లు పెడతామని సానుకూలంగా స్పందించారని, జగన్ రెడ్డి లా దావోస్ వెళ్ళకుండా ఇంట్లో కూర్చొని పబ్జీ ఆడుకోలేదన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజన్ ను మెచ్చుకోవడం, రాష్ట్రంలో పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం చంద్రబాబు విజన్ 2047 విజయాన్ని సూచిస్తోందన్నారు. రాష్ట్రా నికి వచ్చిన కంపెనీలు, స్టార్టప్ కంపెనీల ను కమిషన్ల కోసం లక్షల కోట్ల పెట్టుబడు లను జగన్ మోహన్ రెడ్డి తరిమేశాడ న్నారు. సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకం కూడా అమలుచేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో గుంతలు లేని రహదారులను తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. జి.కొండూరు-దుగ్గిరాలపాడు రహదారి అభివృద్ధి పనులు జరుగు తున్నాయన్నారు. కందులపాడు నుంచి మద్దులపర్వ వరకు విస్తరణతో రహదారి అభివృద్ధికి రూ.40 కోట్లు మంజూరయ్యాయని త్వరలో పనులు చేపడతామన్నారు. ఈ సమావేశంలో జంపాల సీతారామయ్య, చెన్నుబోయిన చిట్టిబాబు, ఉయ్యూరు నరసింహారావు, ధనేకుల బుల్లిబాబు, లంక లితీష్, చారుగుండ్ల ప్రసాద్, గ్రామ సర్పంచ్ గరికిపాటి మంజు భార్గవి, పజ్జూరు రవికుమార్ (వెంకయ్య), లంక రామకృష్ణ వరప్రసాద్, ముప్పిడి నాగేశ్వర రెడ్డి, అంకెం ప్రియదర్శిని, సుఖవాసి శ్రీహరి, ఈమని మురళీకృష్ణ, ధనేకుల శ్రీకాంత్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డివి రాఘవులుకి మద్దతు

● కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల వెల్లడి



రాజమహేంద్రవరం,జనవరి 27 (వార్తాప్రభ) : అధ్యాపక,ఉపాధ్యాయ,ప్రజా సంఘాలు బలపరిచిన ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డి వి రాఘవులుకే తమ మద్దతని కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల ప్రకటించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దశాబ్దాలుగా ఉపాధ్యాయుడిగా సేవలందించి అనేక రకాల సమస్యల పై ఉద్యమాలు,పోరాటాలు చేసిన వ్యక్తి రాఘవులు అన్నారు. కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు,నిరుద్యోగులు,సామాజి క సమస్యల పట్ల అవగాహన,సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం చట్టసభల్లో గొంతెత్తి గట్టిగా మాట్లాడగలిగే పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవులను ఉభయగోదావరిజిల్లాల పట్టభద్రులు పట్టం కట్టాలని కోరారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొర్రా గోపీమూర్తిని గెలిపించినట్టుగానే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ప్రసిద్ధి చెందిన కలంకారిపై డాక్టరేట్ చేయటం అభినందనీయం

● చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ పామర్తి లీలావతి కి కలెక్టర్ ప్రశంస





మచిలీపట్నం,జనవరి 27 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లాలోనే ప్రసిద్ధి చెందిన కాలంకారి పై డాక్టరేట్ చేయడం అభినందనీయమని విజ యవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ పా మర్తి లీలావతి ని కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కే. బాలాజీ ప్రసంశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బాలాజినీ గౌరవపూ ర్వకంగా కలిసిన అనంతరం మాట్లాడుతూ ఐదేళ్ల పాటు కృషి చేసిన ఫలితమే కాలంకారిలో పిహెచ్ డి చేయడం,అందులో సొంత జిల్లాలోని కలంకారిపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణాజిల్లా లో కాలంకారి పరిశ్రమ దేశవిదేశాల్లో పేరు ప్రాఖ్యాతులు గాంచిందని అన్నారు. అటువంటి కాలంకారిపై డాక్టరేట్ చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, రిటైర్డ్ కలెక్టరేట్ సూపరింటెండెంట్ విక్టర్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

# యువగళం లో లోకేష్ వేసిన తొలి అడుగు రాష్ట్ర దశ-దిశను మార్చింది

● కుతంత్రాలు చేసి అడ్డుకున్న గత ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించారు

● లోకేష్ ఇచ్చిన భరోసా కొండంత అండగా 16 వ శాసనసభ ఎన్నికలకు ఒక మైలు రాయి అయ్యింది ● యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మంత్రి లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



గన్నవరం,జనవరి 27 (వార్తాప్రభ) : నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రారంభించి నేటికి సరిగ్గా రెండు సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ కు ఏపి ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. సరిగ్గా రెండేళ్ల క్రితం యువ గళం లో లోకేష్ వేసిన తొలి అడుగు రాష్ట్ర దశ-దిశను మార్చిందని అన్నారు. ఎన్నో ఆటంకాలు ఎదురైనా, ఎన్నో ఇబ్బందులు సృష్టించినా, కుళ్ళు కుతంత్రాలతో అడ్డుకోవాలని చూసినా , జీవో లు తెచ్చినా, మైక్ లేకుండా చేసిన , జనం గొంతుకగా ప్రశ్నించారని అన్నారు. ఊరు, వాడ, పంచాయితీల్లో, మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్లలో నాటి ప్రభుత్వ తప్పులని ఎత్తి చూపుతూ, ప్రజా సమస్యల్ని ఎలుగెత్తి చాటుతు మాట్లాడిన తీరు అమోఘమని కొనియాడారు. జనమే బలమై, బలగమై లోకేష్ నిలిచారన్నారు. రాష్ట్రాన్ని కాపాడడంలో యువగళం పాదయాత్రలో లోకేష్ వేసిన ప్రతి అడుగు తెలుగుదేశం శ్రేణుల్లో నమ్మకం, పోరాటం, కేసులకు వెరవని తత్వం, ఉత్సాహం,ఉద్వేగం ఎమోషన్ గా మారిందన్నారు. లోకేష్ ఇచ్చిన భరోసా కొండంత అండగా 16 వ శాసనసభ ఎన్నికలకు ఒక మైలు రాయి అయ్యిందన్నారు. ఇప్పటికీ యువగళం పాట లోకేష్ పాదయాత్రను ను గుర్తు చేస్తుందన్నారు. ఒక అడుగుతో ప్రారంభమైన లోకేష్ పాదయాత్ర విజయవాడ వచ్చేసరికి జైత్రయాత్రగా మారిపోయిందనీ... గన్నవరం సభలో చెప్పిన అంశాన్ని గుర్తు చేసుకున్నారు, అప్రతిహ జైత్రయాత్రగా లోకేష్ రాజకీయ జీవితం విలసిల్లాలని .... బాసిల్లాలని మనస్ఫూర్తిగా దేవదేవుని కోరుకుంటున్నట్లు చెప్పారు.

# సమాచారశాఖ సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పత్రములు





కాకినాడ,జనవరి 27 (వార్తాప్రభ) : విధులలో ఉత్తమ సేవలందించిన సమాచార శాఖ సిబ్బందికి కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ప్రశంసా పత్రాలు అందించారు. 76వ గణతంత్ర దినో త్సవ వేడుకల సందర్భంగా స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్స్ లో జిల్లా సమాచార. పౌర సంబం ధాల శాఖ కాకినాడ కార్యాలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న పీ.బాబురావు,ఆఫీస్ సబార్డినేట్ జె.సతీష్ బాబులు ఉత్తమ సేవలకు గాను జిల్లా కలెక్టరు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. వీరిని కార్యాలయ సిబ్బంది అభినందించారు.

# జిల్లా ఎస్పీగా బిందు మాధవ్ బాధ్యతల స్వీకరణ



కాకినాడ,జనవరి 27 (వార్తాప్రభ) : కాకినాడ జిల్లా నూతన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అధికారిగా జి బిందు మాధవ్ బాధ్యతలు చేపట్టారు. కర్నూల్ జిల్లా ఎస్పీగా ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించి బదిలీపై కాకినాడ జిల్లాకు వచ్చిన బిందు మాధవ్ సోమవారం కాకినాడలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్న అనంతరం మీడియాతో బిందు మాధవ్ మాట్లాడారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేస్తానని, అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో శాంతి భద్రతలను పూర్తిస్థాయిలో అదుపులో ఉంచేందుకు అన్ని చర్యలు చేపడతానని మహిళల భద్రతకు ప్రత్యేక కార్యాచరణలు రూపొందిస్తామని బిందు మాధవ్ తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు చేయకుండా ప్రత్యేక చర్యలు చేపడతానని ప్రజల, భద్రత రక్షణకి ముందుకు సాగుతానన్నారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్పీకి పలువురు పోలీస్ అధికారులు అభినందనలు తెలిపారు.

# రవాణా శాఖ సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పత్రములు





కాకినాడ,జనవరి 27 (వార్తాప్రభ) : విధినిర్వహణలో ఉత్తమ సేవలందించిన రవాణా శాఖ మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్లు మురళీకృష్ణ,ఎఎంవిఐ నాగేంద్ర, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పెన్సిన్ బాబు లు కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి చేతులు మీదుగా ప్రశంసా పత్రాలు అందుకు న్నారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన వేడుకల్లో ఈ ప్రశంసా పత్రాలు అందుకున్న వీరిని కార్యాలయ అధికారులు,సిబ్బంది అభినందించారు.

# మహా ప్రసాదం పంపిణీలో పద్మశాలి సేవా సంఘం



విస్సన్నపేట,జనవరి 27 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో శ్రీ భద్రావతి సమేత శ్రీ భావన ఋషి స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా మహాప్రసాద లడ్డు మరియు యజ్ఞోప వేతంతో కలిపి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పద్మశాలి సేవ సంఘ అధ్యక్షులు గుడ్డల రాంబాబు మాట్లాడుతూ 140 సంవత్సరాలకు తరతరాలుగా పద్మశాలి కుల బాంధవులు అందరూ శ్రీ బద్రావతి సమేత భావన ఋషి సంబరాలను అత్తవారింటికి వచ్చిన కొత్త అల్లుళ్లతో సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది అన్నారు. సంక్రాంతి వెళ్లిన తర్వాత ఈ సంబరాల కార్యక్రమం నిర్వహించడం అందరికీ తెలిసిందే అని తెలియజేశారు. తోరణపు ఆకు అలంకరణ నుండి అఖండ దీపారాధన హోమం స్వామి వారి కళ్యాణం స్వామి వారి ఊరేగింపు గ్రామ మహోత్సవం స్వామి వారి పూలు ప్రసాదించుట అన్న ప్రసాద వితరణ ప్రసాదం నేడు మహా ప్రసాదం లడ్డు పంపిణీ వరకు రాత్రి పగలు చలిని సైతం చేయకుండా సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం గౌరవాధ్యక్షులు చెరుకు వెంకటేశ్వరరావు, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ చెరుకు వెంకటముత్యం, కార్యదర్శి వెంకట రామారావు గుడ్డల చెన్నారావు కోశాధికారి లకుంపవన్ కుమార్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ( ఆర్.ఈ.ఎఫ్.) రాష్ట్ర కన్వీనర్ గా ఆర్. నారాయణ నాయక్



అనంతపురం,జనవరి 27 (వార్తాప్రభ) : రాష్ట్రంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ను బలోపేతం చేయడానికి, ఉద్యోగుల సమస్య లు పరిష్కారము కోసం, ఉద్యోగులకు ప్రభుత్వ పరంగా దక్కవలసిన హక్కుల సాధన కొరకు, ఉన్నత ఉద్యోగాలలోను, జిల్లా అధికారుల నియామకాలలో రిజర్వేషన్ వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించేందుకు ఒక బలమైన వేదిక అవసరం ఉందనీ ఆర్ పి ఎఫ్ వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు తెలిపారు. ఇలాంటి తరుణంలో రాష్ట్రంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ ఉద్యోగులను ఒక తాటిమీదకు తీసుకొని వచ్చే కార్యక్రమంలో భాగంగానే రాష్ట్ర హడహాక్ కమిటీ ని ఆర్పీఎఫ్ మరియు ఆర్ పి ఎఫ్ వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు ప్రకటించారు. రాష్ట్ర కన్వీనర్ గా ఆర్. నారాయణ నాయక్. కో కన్వీనర్ లుగా :- ఏం. చిట్టయ్య (వైజాగ్), టి. హరి కృష్ణ, (విజయవాడ), డి. అంజి నేయులు (కడప), ఏం. లక్ష్మణ్, (కర్నూల్), డా. జి. సతీష్ కుమార్ (అనంతపురం), ఏం. శ్రీరాములు, (అనంతపురం),పామన్న యాదవ్ (నంద్యాల), రాజశేఖర్, మర్రి స్వామి(అనంతపురం), చింతన్న, ఎస్కేయూ లను సమావేశం లో ఏక గ్రీవంగా నియమించడము జరిగింది. ఈ సమావేశంలో రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ముఖ్య నేతలు, రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ముఖ్య నేతలు పాల్గున్నారు. భవిష్యత్తు ప్రణాళిక కోసం, ప్రతి జిల్లా లో రిజర్వేషన్ ఉద్యోగుల కమీటీ ల ఏర్పాటు కోసం వీరు కృషి చేయడం జరుగుతుంది. ఎన్ని కయిన కమీటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# సెయింట్ మార్టిన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో సాంకేతిక విజ్ఞానంపై అవగాహన మాసం



హైదరాబాద్, జనవరి 27 (వార్తాప్రభ) : సెయింట్ మార్టిన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రతి సంవత్సరం సాంకేతిక విజ్ఞానంపై అవగాహన మానం నిర్వహించబడుతోంది. అసాధారణమైన ఈ సాంకేతిక విజ్ఞాన అవగాహన మాసం సెయింట్ మార్టిన్స్ ఇంజనీరింగ్ కాలేజీ నిర్వాహకులు మర్రి లక్ష్మణ్ రెడ్డి ఛైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. చంద్రశేఖర్ యాదవ్, ప్రొఫెసర్ & గ్రూప్ డైరెక్టర్ డా. పి. సంతోష్కుమార్ పాత్ర సహకారంతో నిర్వహించబడుతోంది. అసాధారణమైన ఈ సాంకేతిక విజ్ఞాన అవగాహన మాసం సెయింట్ మార్టిన్స్ ఇంజినీరింగ్ కాలేజీ 2024 2025 విద్యా సంవత్సరంనకు సంబంధించి 27 జనవరి, 2025న ప్రారంభించబడింది. ఈ సాంకేతిక విజ్ఞాన మానం కార్యక్రమం 1 మార్చి, 2025 వరకు కొనసాగుతుంది. ఈ సాంకేతిక విజ్ఞాన మాసం కార్యక్రమం విద్యార్థులు తమ నైపుణ్యాన్ని మరియు వివిధ రంగాలలో అవగాహనను పెంపొందించుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ సాంకేతిక విజ్ఞాన అవగాహన మానం జరిగే ఒక నెల కార్యక్రమంలో సెయింట్ మార్టిన్స్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు మరియు వివిధ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ సాంకేతిక విజ్ఞాన మాసం విద్యార్థులందరికీ తమ నైపుణ్యాన్ని నిరూపించుకునేందుకు ఒక గొప్ప అవకాశం. ఈ సాంకేతిక విజ్ఞాన మానం కార్యక్రమంలో నిర్వాక మెంబర్లు మరియు డీన్స్ & హెచ్ ఓడీలతో పాటు గత 8 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహణలో అనుభవం కలిగిన ప్రొఫెసర్ & గ్రూప్ డైరెక్టర్ డా. పి. సంతోష్ కుమార్ పాత్ర పాల్గొని విద్యార్థులకు కొత్త సాంకేతిక విజ్ఞానంతోపాటు వలు యాప్ పై అవగాహన కలిగించనున్నారు. ఈ సాంకేతిక విజ్ఞాన మానం కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులందరికీ కాలేజీ ఛైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. చంద్రశేఖర్ యాదవ్లు అభినందనలతోపాటు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఈ సాంకేతిక విజ్ఞాన మానం దిగ్విజయం కావాలని ఆకాంక్షించారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు: ఆర్టీవో శివారెడ్డి






కత్తిపూడి,జనవరి 27 (వార్తాప్రభ) : మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోరాదలని కాకినాడ రవాణా శాఖ ప్రాంతీయ రవాణా అధికారి శివారెడ్డి అన్నారు. 36వ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీధర్ ఆదేశాల మేరకు కత్తిపూడి మోటారు వెహికల్ ఇన్స్పెక్టరు. బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో 2030 సంవత్సరం కల్లా 50% ప్రమాదాలు తగ్గించడమే ధ్యేయంగా ఈ మాసోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ ఆర్టీవో శివారెడ్డి మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించాలని,సీటు బెల్టు పెట్టుకోవాలని,మద్యం సేవించి వాహనం నడుపు రాదని,ట్రిపుల్ రైడింగ్ చేయరాదనే భద్రత నియమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్వేత సాయి,రోడ్డు సేఫ్టీ పోలీసు సిబ్బంది, హీరో టీవీఎస్ షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

# మండలం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పెనుగంచిప్రోలు, జనవరి 27 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు మండలం లో ప్రతి గ్రామం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది, శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయ ఉత్తరద్వారం వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉ.8.30ని లకు ఆలయ కార్యనిర్వహణధికారి నాగ సత్య కిశోర్ కుమార్,దేవస్థానం యావన్మంది సిబ్బంది మరియు చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ధర్మకర్తల మండల సభ్యులు జండా వందనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవస్థానం తరుపున భక్తులకు స్వీట్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు,అలాగే ప్రతి ప్రభుత్వ కార్యాలయ యాలలో, పాఠశాలలో, పోలీస్ స్టేషన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ఏ ప్రభుత్వానికైనా రాజ్యాంగం భగవద్గీత లాంటిది.

**- బిజెపి నేత ఎం రవి కుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జనవరి 27 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి,మాదాపూర్, కొండాపూర్, లింగంపల్లి, మియాపూర్ హాఫీజ్ పేట్ ,హైదర్నగర్,ఆల్విన్ కాలనీ, పాపిరెడ్డి నగర్ డివిజన్లలలోనీ పలు కాలనీలు,బస్తీ లలో స్థానిక బిజెపి నాయకుల ఆహ్వానం మేరకు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి ఒక్క పౌరుడు మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలని 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,ఏ ప్రభుత్వానికైన రాజ్యాంగం ఒక భగవద్గీత లాంటిదని,కుల,మత,హోదా ప్రాతిపదికన రాజ్యాధికారం ఎవరి చేతుల్లో ఉండకూడదని ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారని,స్వాతంత్ర్యం సిద్దించే నాటికి ఎన్నో సమస్యల వలయంలో ఉన్న మన దేశానికి డా.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఒక దిక్సూచిలా నిలిచి దిశానిర్దేశం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా,డివిజన్ నాయకులు,బీజేవైఎం నాయకులు,మహిళా మోర్చా, మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**శేరిలింగంపల్లి,జనవరి 27 (వార్తాప్రభ):** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.డి అన్వర్ షరీఫ్ రిపబ్లిక్ డే జెండా కార్యక్రమంలో పాల్గొని మియాపూర్ క్యాంపస్ పార్టీ కార్యాలయంలో పీఏసీ చైర్మెన్,ఎమ్మెల్యే గాంధీ జాతీయ జెండా ఆవిష్కరించారు.లక్ష్మీ నగర్,ఓంకార్ నగర్ కాలనీ చత్రపతి వెల్ఫేర్ అసోసియేషన్,సుభాష్ చంద్రబోస్ నగర్,మియాపూర్ లోని యూత్ అసోసియేషన్ ,మియాపూర్ టూవీలర్ బైక్స్ అసోసియేషన్,ప్రగతి ఎంక్లేవ్ ఆటో స్టాండ్,మియాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తో కలిసి ఎం.డి అన్వర్ షరీఫ్ జాతీయ జెండా ఎగురవేశారు.అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు మోహన్ ముదిరాజ్,బండారు మహేందర్ ముదిరాజ్,కాజా ,గంగాధర్, ఫయాజ్ ,కొండయ్య,భాస్కర్ బాబురావు మహిళా నాయకులు ,కార్యకర్తలు,యూత్ పాల్గొన్నారు.

## రాజకీయంలో వీడ్కోలు అనేది పదవికే గాని, ప్రజలకు సేవ చేసేందుకు వీడ్కోలు కాదు...

**-మేయర్ శాంతి కోటేష్ గౌడ్, -డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,**



**జవహర్ నగర్, జనవరి, 27:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. డాకా నాయక్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ పాలకవర్గాన్ని శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా మేయర్ శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయంలో వీడ్కోలు అనేది పదవికే గాని ప్రజలకు సేవ చేసేందుకు వీడ్కోలు కాదన్నారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుండే నాయకులకు ప్రజల గుండెల్లో ఎప్పుడూ పదవి ఉన్నట్టే అన్నారు. సేవా దృక్పధం ఉన్న నాయకులకు నిరంతరం ప్రజల అభిమానం ఉన్న నాయకులకు విరమణ అనేది ఉండదని,మళ్ళీ ఎన్నికలు వచ్చే వరకు మీ డివిజన్లలో బాధ్యతయుతంగా పని చేసి అభివృద్ధికి సహకరించాలన్నారు.

# మున్సిపల్ అధికారులు స్పందించండి...

**లేకపోతే ఆందోళన కి వెళ్లుతాం -బిజెపి శ్రేణుల అల్టిమేట్**



**శేరిలింగంపల్లి,జనవరి 27 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మి యా పూర్ డివిజన్ లోనీ మక్త గ్రామం లో గత కొంత కాలంగా డ్రైనేజీ నీరు పొంగి పొర్లుతు ంది.ఈ విషయం పలు మార్లు అధికారులు,పాలకుల దృష్టి కి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు.డ్రైనేజీ పొంగడం వల్ల మురికి కంపుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దోమలు,ఈగలు వ్యాప్తి చెంది రోగాలకు కారణాలు అవుతున్నాయి.డ్రైనేజీ నీరు పొంగడం అధికారులకు గాని, పాలకులకు గాని కన్పించడం లేదా అని అన్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,పాలకులు పట్టించుకోని సమస్య పరిష్కారం చేయాలనీ విజ్ఞప్తి చేశారు.లేదంటే ఆందోళన చేయాల్సి వస్తుందనీ బిజెపి మియాపూర్ డివిజన్ డివిజన్ ప్రెసిడెంట్ లక్ష్మణ్,గణేష్ ముదిరాజ్ గంగారం మల్లేష్, కొంచ శివరాజ్,సార శ్రీను,సారా రాము,హరి పత్రికా ముఖంగా తెలిపారు. 1

# యాదవులు సేవ, రాజకీయ రంగాల్లో ముందుండాలి..

- విద్య, ఉద్యోగం, వ్యాపారాలు లక్ష్యంగా పెట్టుకోవాలి
- పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్, ప్రొఫెసర్ జిఎల్ శ్రీనివాస్ యాదవ్
- యాదవుల అభ్యున్నతికి ఎల్లప్పుడు పాటుపడతా
- అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్ యాదవ్









**హైదరాబాద్, జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హైదరాబాద్ లో కార్వాన్ యాదవ సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు బోడి అశోక్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన అఖిలభారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ తో పాటు పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ జి.ఎల్.శ్రీనివాస్ యాదవ్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్ యాదవ్ లు విచ్చేసి సేవ, రాజకీయ రంగాల్లో విశిష్ట సేవలందించి పలువురికి ఆదర్శంగా నిలిచిన వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ సేవ రత్న అవార్డు గ్రహీత నడికూడ రఘునాథ్ యాదవ్ కు మరియు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ గ్రేడ్-వన్ శాఖ గ్రంథాలయం అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన నక్క బాల్ రాజ్ యాదవ్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు విద్యా ఉద్యోగం మరియు వ్యాపార రంగాల్లో ముందున్నట్లయితే రాజకీయ రంగాల్లో అవలీలగా రాణిస్తామని పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన యాదవకుల విద్యార్థులకు మరియు వారి యొక్క అభివృద్ధికి నేను ఎల్లవేళలా ముందుంటానని అలాగే సేవా రంగాల్లో మరియు రాజకీయ రంగాల్లో కష్టపడే వారికి తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్ యాదవ్ అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ప్రత్యేకంగా మమ్ములను ఆహ్వానించి పూల బొకే, షాలువాలతో ఇంత ఘనంగా సత్కరించిన యాదవ సంఘం పెద్దలకు అఖిలభారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత నడికూడ రఘునాథ్ యాదవ్ మరియు గ్రేడ్-వన్ శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్ లు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ యాదవ్, రాష్ట్ర యువత అధ్యక్షుడు గొర్ల యశ్వంత్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పద్మారం వెంకటేష్ యాదవ్, షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్, యువత జిల్లా ఉపాధ్యక్షుడు దావాజీ శ్రీనివాస్ యాదవ్ మరియు జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# అనురాగ్ లో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవము

**కాప్రా,జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** యెల్లారెడ్డి గూడ లో కల అనురాగ్ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో 76 వ గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా గా జరుపుకున్నారు. ఉదయం 9.00 గం. లకు డా. రామ్, శ్రీమతి బిందు జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల తో అలంకరించి, జాతీయ పథకాన్ని ఎగుర వేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భముగా గత రెండు రోజులు గా విద్యార్థులకు ఆట పోటీలను నిర్వహించి, విజేతలను బహుమతులతో ప్రోత్సహించారు. ఈ సందర్భముగా డా. రామ్ ఫౌండర్ అందరికి 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకంక్షాలు తెలిపారు. ఈ వేడుకలో తల్లిదండ్రులు, ఉపాద్యాయులు, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. అందరికి మిఠాయి మరియు కార ప్యాకెట్ లను పంచి పెట్టారు.





# ప్రజలు తమ సమస్యలు తెలుపుకునేందుకు ప్రజావాణి అతి ముఖ్యమైన కార్యక్రమం

**ప్రజావాణి కార్యక్రములో వచ్చిన ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలి -జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి**





**శేరిలింగంపల్లి,జనవరి 27 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు.ఇక్కడి జోనల్ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్,ఎలక్ట్రికల్,యూబీడీ, వెటర్నరీ,సానిటేషన్ విభాగాల అధికారులతో కలిసి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ప్రజావాణిలో అందుబాటులో ఉండి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జోనల్ కార్యాలయంలో పలు సమస్యలపై ప్రజల నుంచి 7 వినతులు రాగా...జోన్ వ్యాప్తంగా పలు విభాగాలకు సంబంధించి మొత్తం 17 వినతులు అందాయి. అందులో కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు.ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకునేందుకు ప్రజావాణి అత్యంత కీలకమైన వేదికన్నారు. ప్రజావాణి సందర్భంగా వారి నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వాటి పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని స్పష్టం చేసారు.ప్రతి వినతిని విధిగా సర్కిళ్లలో రికార్డులలో నమోదు చేయాలని,నిర్దిష్ట సమయంలో పరిష్కరించి ప్రజలకు సమాచారం అందించాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి సూచించారు.ప్రతి సోమవారం సర్కిళ్లలో డీసీ సహా ఆయా విభాగాల అధికారులు విధిగా ప్రజావాణిలో అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ శంకర్,ఈఈ మల్లిఖార్జున్,డీడీ శ్రీనివాస్,విల్సన్,సిటీ ప్లానర్ శ్యామ్,ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు నాణ్యత తో పాటు, ప్రజలకు ఇబ్బంది లేకుండా సకాలములో పూర్తి చేయాలి.

**అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏం.ఎల్ ఏ.గాంధీ ఆదేశం**





**శేరిలింగంపల్లి,జనవరి 27 (వార్తాప్రభ):** చందానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి ఎన్.హెచ్ 65 ప్రధాన రహదారి పై బి.హెచ్.ఈ.ఎల్ చౌరస్తా లో రూ. 170 కోట్ల రూపాయల అంచనావ్యయం తో చేపడుతున్న ఫ్లై ఓవర్ నిర్మాణం లో భాగంగా జరుగుతున్న ఫ్లై ఓవర్ నిర్మాణం పనులను,సర్వీస్ రోడ్డు విస్తరణ మరియు వరద నీటి కాల్వల నిర్మాణం పనులను,మంజీర మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులను కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పరిశీలించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ బీహెచ్ఈఎల్ చౌరస్తా కు మహర్దశ అని,త్వరలోనే ట్రాఫిక్ కష్టాలు తీరునని, రూ.170 కోట్ల రూపాయల అంచనావ్యయం తో 1.65 కెఎం మేర పొడవు,6 లైన్ల బ్రిడ్జి,6 లైన్ల సర్వీస్ రోడ్డు తో కుడిన ఫ్లై ఓవర్ ను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,ప్రజల సౌకర్యార్థం నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ నిర్మాణము పనులను వేగవంతం చేయాలని,వరద నీరు కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని,వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు,జాగ్రత్తలు తీసుకోవాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా మంజీర మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని, నిత్యము ప్రయాణికులతో రద్దీగా ఉండే జాతీయ రహదారి కావడం ప్రజలకు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి అని,ప్రజలకు, వాహనదారులకు,స్థానికులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ,ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని,ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని, నిర్మాణం జరుగుతున్న సమయంలో వ్యర్థాలను వెంటనే తరలించాలని,మట్టి కుప్పలను వెంటనే తొలగించాలని,సర్వీస్ రోడ్డు లో పనులు త్వరితగతిన పూర్తి చేయాలి,ప్రజలకు ఎటువంటి ఇబ్బది కలగకుండా అప్రోచ్ రోడ్లు ను వెంటనే పునరుద్ధరించాలని,సర్వీస్ రోడ్డు లో తీసిన గోతుల చుట్టూ రక్షణ వలయాలను ఏర్పాట్లు చేయాలని,ప్రమాదాల నివారణ కై రక్షణ వలయాలు ఏర్పాట్లు చేయాలని,ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా అన్ని రకాల రకాల చర్యలు తీసుకోవాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.సర్వీస్ రోడ్డు లో షాప్ ల సముదాయం ముందు తీసిన గోతుల చుట్టూ రక్షణ చర్యలు తీసుకొని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని,ఫ్లై ఓవర్ నిర్మాణం పై అధికారులకు పలు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగినది అని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారి సుఖవంతమైన ప్రయాణం కు బాటలు వేసేవిధంగా చర్యలు తీసుకోవాలని పీఏసీ చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్,మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ గౌడ్,రఘునాథ్ రెడ్డి ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,జనార్దన్ రెడ్డి,నాగరాజు,ఓ వెంకటేష్ అక్బర్ ఖాన్,పోషయ్య,భవాని ,అనిల్,నరేందర్ బల్లా,యూసఫ్,రాజశేఖర్ రెడ్డి,సందీప్ రెడ్డి,యశ్వంత్ రెడ్డి,మరియు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

హైదరాబాద్

## పదోన్నతి హెూదా కాదు బాధ్యత!!

- పారదర్శకత విధులు పోలీస్ గౌరవాన్ని పెంచుతాయి
- ఉత్సాహం మరింత బాధ్యతను పెంచాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 27 (వార్తాప్రభ ప్రతినిధి)** పదోన్నతి హెూదా కాదు బాధ్యత అని తెలిపారు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్. ఈ మేరకు సోమవారం సిపి కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ హెూదా నుండి ఏఎస్ఐగా ప్రమోట్ అయిన 10 మందికి, ఇద్దరూ ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్ళకు ఏఆర్ ఏఎస్సైలుగా ర్యాంకు పదోన్నతి చిహ్నం (వన్ స్టార్) అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి సిపి పలు సూచనలను చేశారు. పారదర్శకత విధులు పోలీస్ గౌరవాన్ని పెంచుతాయి అని అన్నారు. పదోన్నతి ఉత్సాహం మరింత బాధ్యతను పెంచాలి అని సూచించారు. పోలీస్ శాఖకు మరింత పేరు తెచ్చే విధంగా ప్రమోషన్ పొందిన ఏఎస్సైలు డ్యూటీలు నిర్వర్తించాలని సూచనలు చేశారు.

# తారకేశ్వరి' మూవీ పోస్టర్, ట్రైలర్ లాంచ్

**తారకేశ్వరి సినిమా పోస్టర్ విడుదల కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న జూబ్లీహిల్స్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్**





**హైదరాబాద్, జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ శివ సాయి ఫిలిం బ్యానర్లో డైరెక్టర్ వెంకట్ రెడ్డి నంది దర్శక నిర్మాణంలో శ్రీకరన్, అనూష, షన్ను హీరో హీరోయిన్లుగా తెరకెక్కుతున్న సస్పెన్స్ సెంటిమెంటల్ థ్రిల్లర్ మూవీ 'తారకేశ్వరి'. ఈ చిత్రం పోస్టర్, ట్రైలర్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ఫిలిం ఛాంబర్లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తారకేశ్వరి చిత్ర యూనిట్ కి శుభాకాంక్షలు తెలుపుతూ చిన్న సినిమాలను ప్రజలు ఆదరించాలని ఈ సినిమా థియేటర్లో చూడాల్సిందిగా ప్రేక్షకులకు శ్రీశైలం యాదవ్ కోరారు

**యువగళం పాదయాత్రకు రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా**

# నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వర్గీయ ఎన్టీఆర్ కు నివాళి.



**కైకలూరు జనవరి 27 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గం,కైకలూరు మండలం,కైకలూరు లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధిసృష్టికర్త - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐ.టి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రారంభించిన యువగళం పాదయాత్ర 2 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా,నందమూరి తారక రామారావు విగ్రహానికి, పూలమాలలు వేసి, నివాళులు అర్పించి,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు,కో- కన్వీనర్ తేరా రమేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పోరేషన్ డైరెక్టర్ పైడిమర్రి జయశ్యామల మాల్యాద్రి, జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పోలవరపు లక్ష్మీరాణి,జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.కె.బాబు, తెలుగుదేశంపార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి చక్కా పూర్ణ,తామరకొల్లు నీటి సంఘం అధ్యక్షులు గంగుల ఏసురాజు,మాజీ సర్పంచ్ తెంటు నాగేశ్వరరావు, మాజీ యమ్.పి.టి.సి దోకల శ్రీనివాస్,లక్కింశెట్టి మోహన్,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి ఆచంట వినయ్,ఉపాధ్యక్షులు పడమట వాసు,వేములపల్లి కారుణ్య,బంకపల్లి భాస్కరరావు,వేల్పూరి చంద్రమోహన్,అద్దేపల్లి బ్రహ్మాజీ,హబీబ్,దైతగుంజ రామస్వామి,వరహపట్నం గ్రామ టిడిపి అధ్యక్షులు పళ్ళెం తాతారావు,మండవల్లి మండల యూనిట్ కన్వీనర్ ముత్యాల జీవన్,గోపవరం బూత్ కన్వీనర్ రాజులపాటి పాండురంగారావు, దొడ్డాకుల నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## నాడు జయ.. నేడు జగన్.. స్టోరీలో చిన్న మార్పు!

రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందన్నది ఎవరూ చెప్పలేరు. కొందరు పైకి కనిపిస్తారు.. మరికొందరు వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగుతారు. తద్వారా జరగాల్సిన కార్యక్రమాలు జరిగిపోతాయి. ఇది పార్టీలకు నష్టమూ కావొచ్చు.. కాదంటే కష్టమూ కావొచ్చు. ప్రస్తుతం ఏపీ లోవైసీపీ పరిస్థితి దిన దిన గండంగా మారిపోయింది. పార్టీకి మూలస్తంభంగా ఉన్న విజయసాయిరెడ్డి వెళ్లిపోయిన దరిమిలా.. వైసీపీలో ఇంకెన్ని ఔట్లు పేలుతాయో.. ఇంకెంత మంది జగన్‌కు గుడ్‌బై చెబుతారో అన్న చర్చ తెరమీదికి వచ్చింది. అయితే.. ఇది యాదృచ్ఛికం కాదు. ఒకప్పుడు కేంద్రంలోని కాంగ్రెస్‌ను ఎదిరించి సొంత పార్టీ పెట్టుకున్నంత ఈజీగా బీజేపీతో జగన్ రాజకీయాలు చేయలేదన్న కొన్నాళ్లుగా వినిపిస్తూనే ఉంది. రాజకీయంగా ఎంత బలంగా ఉన్నా.. తగ్గాల్సిన చోట తగ్గక తప్పదన్న సూత్రం ఒక్క ఏపీలోనే కాదు.. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కళ్లకు కట్టిన వాస్తవం. ఈ విషయంలోనే జగన్ వేసిన తప్పటడుగు(ఆయన దృష్టిలో మంచిదే కావొచ్చు) ఇప్పుడు పార్టీకి పెను శాపంగా పరిణమించిందని అంటున్నారు పరిశీలకులు. తమిళనాడులో ఒకప్పుడు అప్రతిహతంగా చక్రం తిప్పిన జయలలితను తమవైపు తిప్పుకొనే ప్రయత్నం చేసిన బీజేపీ.. ఈ విషయంలో విఫలమైంది. తర్వాత కాలంలో జయలలిత పరిస్థితి ఎలాంటి టర్న్‌లు తీసుకుందో అందరికీ తెలిసిందే. అంతేకాదు.. పార్టీని రెండు ముక్కలు చేయడంలోనూ కమల నాథుల హస్తం ఉందని పరిశీలకులు చెబుతారు. తెలంగాణలో అధికార చక్రం తిప్పిన బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి కూడా ఇంచు మించు అలానే ఉందన్నది జగమెరిగిన సత్యం. ఇలా.. తాను అడుగులు వేయాలని అనుకున్న చోట కమల నాథులు తమ దైన శైలిలో రాజకీయాలు చేస్తారు. %సూశ్రీంశీ =ఘుం% – కేంద్ర ప్రభుత్వం గుర్తించిన పద్మ 'స్త్రీల' ఘనతలు.. ప్రత్యేకతలివే ఇప్పుడు ఆ పరిస్థితి జగన్‌కు వచ్చిందనేది పరిశీలకులు చెబుతున్న మాట. గత ఏడాది ఎన్నికలకు ముందు వరకు జగన్ తో చెలిమి కోసం బీజేపీ తహతహలాడిన మాట వాస్తవం. కానీ, మైనారిటీ ఓటు బ్యాంకు కదల బారుతుందన్న బాధతో ఆ పార్టీకి అప్రకటిత మద్దతుకే పరిమితమయ్యారు జగన్. ఇది.. ఎన్నికల్లో ఓటమికి మాత్రమే పరిమితం కాలేదు... ఇప్పుడు పార్టీకే ఎసరు వచ్చే పరిస్థితి వచ్చిందని జాతీయ రాజకీయ వర్గాల మాట. బీజేపీ నేతలతో అవినాభ సంబంధాలు కొనసాగిస్తున్న సాయిరెడ్డిని వైసీపీ నుంచి తప్పించడం వెనుక కమల నాథులు ఉన్నారన్నది అందరూ చెబుతున్న మాటే. ఇక, ఈ పోకలు కొనసాగితే.. పార్టీ మనుగడకే ప్రమాదమన్న విషయాన్ని జగన్ గుర్తించకపోతే.. పెను ఉప ద్రవం.. తన్నుకొచ్చేందుకు రెడీగానే ఉందని చెబుతున్నారు. తాను చేయాలని అనుకున్న పనిని.. బీజేపీ తన ప్రమేయం లేకుండానే చేయిస్తుంది. ఈ విషయంలో ఆర్జేడీ నుంచి బీజేడీ వరకు..అనేక పార్టీలకు అనుభవంలో ఉన్నదే. సో.. ఇప్పుడు వైసీపీలోనూ.. ఇలాంటి కలకలమే రేగింది. అయితే.. జయలలిత పార్టీ అంత కాకపోయినా.. రమారమి.. భవిష్యత్తులో అంత ఉపద్రవం తప్పకపోవచ్చని పరిశీలకుల అంచనా. ఇప్పటి వరకు ఒక ఎత్తు అయితే.. జగన్‌కు ఇక నుంచి మరో ఎత్తుగా రాజకీయాలు మారనున్నాయని చెబుతున్నారు.

## దివ్యాంగులు, వయోవృద్ధుల ఉపకరణాలపై అవగాహన క్యాంప్



**సంగం, జనవరి 27 (వార్తాప్రభ):** శ్రీ పొట్టిశ్రీరాములు జిల్లా సంగం ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీడీఓ షాలెట్ కేంద్ర ప్రభుత్వ సంస్థ సంయుక్త ప్రాంతీయ కేంద్రం వారి ఆధ్వర్యంలో దివ్యాంగులు, వయోవృద్దుల ఉపకరణాల కొరకు ప్రత్యేక అవగాహనా క్యాంప్ నిర్వహించారు. క్యాంపు లో దివ్యాంగులు, వయోవృద్ధులకు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించి ఉపకరణాల కు అర్హులైన వారి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేసుకున్నారు. దివ్యాంగులు, వయోవృద్ధులు ఈ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్యాంపులో పాల్గొన్న వారి వివరాలు కేంద్ర ప్రభుత్వానికి పంపి సదరన్ సర్టిఫికెట్ లో ఉన్న అంగవైకల్యం శాతాన్ని ను బట్టి వారికి ఉపకరణాలు రావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఫిజియోథెరపీ లెక్చరర్ రామానుజులు, ప్రోస్థెటిస్ట్‌లు %ు% ఆర్థోటిస్ట్ వైద్యులు స్తుతిలిక మిశ్ర , స్పెషల్ ఎడ్యుకేటర్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మలాంటి తెలుగు పదాలు



చిరుగాలి వీచింది
మరుమల్లె విరిసింది
కనువిందు చేసింది
మేను పులకించింది
విరిజాజి నవ్వింది
హరివిల్లు వెలిసింది
సప్త వర్ణాలతో
హృదయాలు దోచింది
శశి వోలె పసిపాప
ముద్దుగా తోచింది

వెన్నెలమ్మ వెలుగై
చీకటిని తరిమింది
ఇంటిలో మా అమ్మ
ముద్దలే చేసింది
చందమామను చూపి
బొజ్జలే నింపింది

**గద్వాల సోమన్న**
,9966414680

# చీకూ చింతా లేని చిలిపి పనులతో సాగిన చిరుప్రాయపు అల్లర్లు ఆనాడు

### తమ పిల్లల భవిష్యత్తు,వారి బంగారు బాట కోసం వెతుకులాట నేడు
### ఆనాటి ఆ జ్ఞాపకాలన్ని మధురాతి మధురం




**విజయవాడ పశ్చిమ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చేకూ చింతా లేని చిలిపి పనులతో సాగిన చిరుప్రాయపు అల్లర్లు ఆనాడు...తమ పిల్లల, పిల్లలు భవిష్యత్తు,వారి బంగారు బాట కోసం వెతుకులాట ఈ నాడు...ఏదేమైనా ఆనాటి జ్ఞాపకాలన్నీ మధురాతి మధురం అంటూ....... విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనితేలప్రోలు రాజా హై స్కూల్లో 10 వ,తరగతి 1975 బ్యాచ్ 2025 విద్యార్థినీ విద్యార్థులు స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా ఆనాటి బాల్య మిత్రబృందం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం ఉదయం భవాని ద్వీపంలో సమావేశమై స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సంప్రదాయ బద్ధంగా జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమంకి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దింటి రామ కృష్ణమాచార్యులు ప్రార్థనా గీతం ఆలపించగా సరస్వతి స్వాగతం పలికారు. ముఖ్యఅతిథి బాయన వెంకట్రావు పాల్గొని ప్రసంగించారు. గౌరవ అతిథిగా బత్తుల అబ్బాయి కూడా ప్రసంగించగా పిల్లా నటరాజు సుదూర ప్రాంతాలనుండి వచ్చిన ప్రతి పూర్వ విద్యార్థిని విద్యార్థులను పేరుపేరునా ధన్యవాదాలు తెలిపి ఆహ్వానించారు.ప్రతి ఒక్కరూ వారి చిన్ననాటి స్మృతులను వల్లించుకుంటూ..భాద్యతలు లేని తప్పటడుగుల ఆ బాల్యం ..భాద్యతలు మోసీ మోసీ సత్తువ కోల్పోయిన ముసలితనం తప్పటడుగులు..ప్రతీ ఒక్కరూ నెమరు వేసుకున్నారు. ఎవరెవరు ఏ ఏ వృత్తుల్లో ఉన్నారో పరస్పరం పాలు పంచుకొన్నారు. వారి వారి పిల్లలు, మనువడు, మనవరాళ్ళు వివరాలు తెలుచుకొని ఒకరినొకరు అభినందించుకొన్నారు. అనంతరం ఆటపాటలతో వారంతా చిన్న పిల్లలైయ్యారు. లక్కీడిప్పులు బహుమతులతో సత్కార కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సారధ్యం వహించిన ఇల్లిపిల్ల సరస్వతి, లేళ్ల విజయలక్ష్మిలకు బాల్య మిత్రులు అందరూ అభినందనలు తెలిపారు.

# ఐకమత్యంతోనే నగరాభివృద్ధి సాధ్యం - రాయన భాగ్యలక్ష్మి, నగర మేయర్

### ప్రజలందరికీ స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం ఉండాలి- డాక్టర్ డి చంద్రశేఖర్, ఇంచార్జ్ కమిషనర్





**విజయవాడ పశ్చిమ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధుల ఐకమత్యంతోనే నగరాభివృద్ధి సాధ్యమని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు.ఆదివారం ఉదయం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధాన కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, తదుపరి నగర మేయర్ విజయవాడ నగర పాలక సంస్థ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్సిసి, ఆర్మీ, నేవీ, ఎయిర్విన్, దళాల విద్యార్థుల గౌరవ వందనాన్ని నగర మేయర్ ఇన్చార్జ్ కమిషనర్ స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఐకమత్యంతో నగరాభివృద్ధి సాధ్యమని, ప్రజలు స్వేచ్ఛ స్వాతంత్రం జీవించడానికి కల్పించిన రాజ్యాంగం జనవరి 26, 1950 నుండి అమల్లోకి రావడం వలన మనము గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. వేడుకలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి, ప్రజలకి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే కాదని, మన రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గుర్తుచేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలందరికీ స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, ఉండాలని, ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుందని, ఇది మనమందరం గౌరవించవలసిన రోజుని, భారతదేశం విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలు శాంతియుతంగా సహజీవనం చేసే అపారమైన వైవిధ్యభరితమైన దేశమని,. గణతంత్ర దినోత్సవం మనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందని, ప్రతి పౌరుడు సామరస్యంతో జీవించడానికి మన రాజ్యాంగం పునాది వేసిందని, ఈ వైవిధ్యాన్ని స్వీకరించి ఐక్యమైన, సంపన్నమైన భారతదేశం కోసం కృషి చెయ్యాలని అన్నారు.ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో గల ప్రతిభవంతులకు ప్రతిభ పురస్కారాలు అందించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్. డిప్యూటీ మేయర్ అవుతు శైలజ, టిడిపి ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, సిపిఐ ఫ్లోర్ లీడర్ సత్తిబాబు, కార్పొరేటర్లు శర్వాణి మూర్తి, ఉమ్మడి చంటి, జాస్తి సాంబశివరావు, షాహినా సుల్తానా, చెన్నగిరి రామ్మోహన్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "పరమేశ్వరా చారిటబుల్ ట్రస్ట్ " వ్యవస్థాపక అధ్యక్షుడు కందుల పరమేశ్వరరావు కి కలెక్టర్ చేతులు మీదుగా సత్కారం



**విజయవాడ పశ్చిమ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమాజానికి ఎన్నో విధాలుగా సేవలు అందించిన కందుల పరమేశ్వరరావు జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా ప్రశంచా సేవా ధ్రువీకరణ పత్రం అందుకున్నారు.గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ఆయనకు ఈ గౌరవం దక్కింది. పరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేసిన చేస్తున్న నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు, దుప్పట్లు %ు% చీరలు పంపిణీ కార్యక్రమాలు, గోమాత సేవలు, విద్యార్థులకు బుక్స్ పంపిణీ కార్యక్రమాలు, వృద్ధులకు ఆనేక సేవాకార్యక్రమాలకు గాను, రాష్ట్ర ప్రభుత్వం నుండి "ప్రశంశాత్మక సేవల ధ్రువీకరణ పత్రము " నువిజయవాడ పరేడ్ గ్రౌండ్స్ లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదగా కందుల పరమేశ్వర రావు (వ్యవస్థాపక %ు%అధ్యక్షుడు) తీసుకొన్నారు."సర్వప్రాణి సేవయే మాధవ సేవ "అన్న అర్యోక్తిని నిజం చేస్తూ, తన ట్రస్ట్ ద్వారా పేదలకు అన్న, వస్త్ర దానాలు, గోమాత, జల చరాల వంటి మూగ జీవులకు సైతం ఆహారాన్ని అందిస్తూ, కరోనా లాక్ డౌన్ సమయంలో రోజుల తరబడి పేదలకు అన్నదానం చేసిన తన మిత్రుడు కందుల పరమేశ్వరావు కు ఇలాంటి గుర్తింపులు భవిష్యత్ లో మరెన్నో లభించాలని, అతని సేవాకార్యక్రమాలు మరింతగా విస్తరించాలని ఆకాంక్షిస్తూ దేగల రామారావు డిప్యూటీ ట్రైనింగ్ ఆఫీసర్ , జె ఎం ఐటిఐ , చిన్నకాకాని, మంగళగిరి )ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరై, కందుల పరమేశ్వరరావు ని అభినందించారు. కాగా ఈ సేవా పత్రం అందుకొన్న పరమేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సత్కారం సమాజంలో తన బాధ్యత ఇంకా పెరిగిందన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల పోస్టులను రాజకీయాలు చేయవద్దు

### కార్మికులకు అన్యాయం జరిగితే ఉద్యమం తప్పదు




**.విజయవాడ పశ్చిమ, జనవరి 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ నుండి కొత్తగా తీసుకుంటున్న పరిస్థితుల కార్మికుల పోస్టులకు డ్వాక్రా గ్రూపులలో ఉండి ఇప్పటికే కాంట్రాక్ట్ పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు సీనియారిటీ ప్రకారం పోస్టులలో అవకాశం కల్పించాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, మినిస్ట్రీయల్ అల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రారా రాంబాబు , తుపాకుల ప్రతాప్ తదితరులు కమిషనర్ ని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నగరంలో అదనపు పారిశుధ్య కార్మికుల అవసరం ఏర్పడినప్పుడు అనగా కరోనా, దసరా, భవాని మాలలు, స్వచ్ఛ సర్వేక్షన్, సిల్ట్ తొలగింపు, ఎన్నికలు, అత్యవసర పనులు మరియు ఈ మధ్యకాలంలో వచ్చిన వరదలు సందర్భంగా సుమారు 60 మంది కాంట్రాక్ట్ కార్మికులు రెగ్యులర్ గా పనిచేయుచున్నారని అన్నారు. నగరంలో జరుగుతున్న ముఖ్యమైన కార్యక్రమాలలో పారిశుధ్య కార్మికులు అవసరమైనప్పుడల్లా వీరు వచ్చి పని చేయుచున్నారని, వీరందరికీ పారిశుధ్య పనుల పట్ల పూర్తి అవగాహన ఉందని అన్నారు. వీరందరూ కూడా ఎప్పటినుండో డ్వాక్రా గ్రూపులలో కూడా ఉన్నారని తెలిపారు. వారి శుద్ధ కార్మికుల పోస్టులలో రాజకీయాలకు చేరాయని, పనిచేసే కార్మికులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. నగరపాలక సంస్థ నుండి అదనంగా తీసుకోనున్న పారిశుధ్య కార్మికుల పోస్టులకు సీనియారిటీ ప్రకారం తీసుకోకపోతే ఏఐటీయూసీగా ఉద్యమం చేస్తామని అన్నారు. అవసరమైతే న్యాయపోరాటానికి కూడా సిద్ధంగా ఉంటామని తెలిపారు. తక్షణం రాజకీయాలు మానుకొని కష్టపడే వారికి అవకాశం కల్పించాలని కోరారు.

## శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు జయప్రదం చేయండి

### రాష్ట్ర ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ పిలుపు




**విజయవాడ పశ్చిమ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మానిఫెస్టో లో పెట్టిన విధంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం కి ఆర్య వైశ్యులు ఎంతో రుణపడి ఉంటామని దూండి రాకేష్ ఓ ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సంవత్సరం జనవరి 31వ,తేదీన వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా పెనుగొండ లోని అమ్మవారి ఆలయం లో నిర్వహించడం జరుగుతుంది.కావున మీ మీ గ్రామాల్లో,మండలాల్లో , జిల్లాలోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం లో జరిగే అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే, ఎంపీ మరియు ప్రభుత్వ అధికారులను ఆహ్వానించి అమ్మవారి చరిత్ర ను అందరికీ తెలియజేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆర్యవైశ్య వెల్ఫేర్ , డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేశ్ విజ్ఞాన చేశారు.

## శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**విజయవాడ పశ్చిమ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వించిపేటలో ఉన్న శ్రీవిద్యాంజలి హైస్కూల్లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్కూలు ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు సందర్భంగా భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.తదుపరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు దేశ భక్తి గీతాలను ఆలపించగా పలువురు విద్యార్థులు దేశనాయకుల మరియు భరతమాత వేషధారణలు ప్రదర్శించారు.ఈ సందర్భంగా పుప్పాల శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి భారత రాజ్యాంగం రూపొందిన విధానం, డాక్టర్ అంబేద్కర్ తో పాటు పలువురి నాయకుల కృషి, త్యాగాల ఫలితమే మనరాజ్యాంగ నిర్మాణం అని,చరిత్రలో ముఖ్య ఘట్టలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కఠారి జ్యోత్స్న, నాగమణి,సుధీర్ కుమార్,జాబినా, ప్రసన్న, ఉషారాణి, సువర్ణ, ముంతాజ్ తదితర టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా జక్కంపూడి కాలనీ లో ఉచిత మెగా వైద్య పరీక్షలు



**విజయవాడ పశ్చిమ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్ పి టీ సి కొరగంజి సత్యనారాయణ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జక్కంపూడి కాలనీలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు.ప్రజా వైద్యశాల డాక్టర్ వాండ్రాసి శ్రావణ్ కుమార్ ,శంకర్ కంటి ఆసుపత్రి డాక్టర్ రాధాకృష్ణ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో. తొలుత ఎంపీటీసీ కొరగంజి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజా వైద్యశాల డాక్టర్ తో బీపీ, షుగరు, జనరల్ చెకప్ చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. శంకర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నేత్ర పరీక్షలు చేసి శుక్లాలు ఉన్నవారికి ఆరోగ్యశ్రీ ద్వారా శుక్లాల ఆపరేషన్లు చేయడం జరుగుతుందని చెప్పారు. శుక్లాలు లేని వారికి హై డ్రాప్స్ కళ్ళజోళ్ళు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాని సుమారుగా 300 మంది ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గూడేల రామకృష్ణ (ఆర్కే),సోషల్ వర్కర్ డి రాము, ప్రజా వైద్యశాల సిబ్బంది, శంకర్ కంటి ఆసుపత్రి సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ అధ్యాపకురాలిగా ప్రశంసా పత్రం అందుకున్న డాక్టర్ పామర్తి లీలావతి



**విజయవాడ, జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా చేతుల మీదుగా ఉత్తమ అధ్యాపకురాలిగా ప్రశంసా పత్రం విజయవాడ, పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ పామర్తి లీలావతి అందుకున్నారు.

# కనిగిరి నియోజకవర్గంలో అహర్నిశలు అభివృద్ధే లక్ష్యంగా చేసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

### మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

**కనిగిరి జనవరి 27 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గంలో సోమవారం నియోజకవర్గం లోని పీసీ పల్లి మండలం, కనిగిరి మండలాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి ఆహ్వానం మేరకు విచ్చేసిన మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి అభివృద్ధిని శరవేగంతో శంకుస్థాపన చేశారు. ముందుగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, టిడిపి నాయకులు, కార్యకర్తలు పూర్ణకుంభంతో మంత్రివర్యులు డోల బాల వీరాంజనేయ స్వామికి ఘనంగా స్వాగతం పలికారు. కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఐదు కోట్ల రూపాయలతో అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తో కలిసి మంత్రి బాల వీరాంజనేయ స్వామి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ఉగ్ర, మంత్రి బాల వీరాంజనేయ స్వామి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో ఏడు నెలల్లో 23 కోట్లతో రోడ్ల నిర్మాణం జరిగిందని, అభివృద్ధి కోసం ప్రతి నిత్యం కష్టపడే వ్యక్తి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అని, ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ దావోస్ పర్యటనతో ఎన్నో పరిశ్రమలు వస్తాయని, ప్రతి కుటుంబం సాధికారత



సాధించాలి అనేది సీఎం చంద్రబాబు ఏకైక లక్ష్యం అని మంత్రి బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తి అయిందని రాక్షస పాలన నుంచి విముక్తి కలిగించడానికి యువగళం పాదయాత్ర చేపట్టి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత నారా లోకేష్ కూ దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. కంచర్ల వారి పల్లె హై స్కూల్లో విద్యార్థులతో కలిసి మంత్రి డోలా, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి విద్యార్థులతో కలిసి భోజనం చేసి



సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల టిడిపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, పామూరు టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, టిడిపి నాయకులు రాచమల్ల శ్రీనివాసులు రెడ్డి, షేక్ షరీఫ్, సానికొమ్ము విజయభాస్కర్ రెడ్డి, జానీ పామూరు మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు, కనిగిరి నియోజకవర్గం లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రాచలంలో భద్రాది సీతారాములను దర్శించుకున్న బైరెడ్డి, దారపనేని





**కనిగిరి జనవరి 27 పార్తీ ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి సోమవారం భద్రాచలంలోని ఆ భద్రాది సీతారాములను దర్శించుకున్నారు. పుణ్య దంపతులైన ఆ సీతారాముల దర్శనంతో కుటుంబంలో ఇంటిల్లపాది సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వెలుగోందు తారని, అందరి బంధువు భద్రాచల రామయ్య, ఆదుకునే ప్రభువు, అయోధ్య రామయ్య, అందరికీ చేయూతనిచ్చే సీతారామయ్య, కోర్కెలు తీర్చే కోదండరామయ్య అని భకులు అపారమైన నమ్మకంతో భద్రాచలంలోని సీతారాముల వారిని దర్శించుకుంటారని, దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు. యడవల్లి వెంకటరెడ్డి, జాజం హరికృష్ణ సీతారాములను దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## సమస్యలకు నిర్ణీత సమయంలో పరిష్కారం అందించాలి

**- జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు**



**మచిలిపట్నం జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమం ద్వారా 31 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ. ఆర్ గంగాధర్ రావు సమస్యతో వచ్చిన బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించే క్రమంలో మనం చిరునవ్వుతో ఆ ఫిర్యాదును స్వీకరించి, వారితో వారి సమస్యను గూర్చి మనస్పూర్తిగా మాట్లాడితే వారి సమస్యలు సగం పరిష్కారం అక్కడే జరిగినట్లుగా బాధితులు భావిస్తారని, ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్య విని సానుకూలంగా స్పందించి, వారి సమస్యపై తప్పక న్యాయం చేస్తామనే నమ్మకాన్ని వారిలో కలిగించాలని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు నిర్వహించిన "మీకోసం" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల వద్ద నుండి ఎస్పీ , ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యనారాయణ ఫిర్యాదులను స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి, వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ గారు సంభంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి, వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి, ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, ఉద్యోగ మోసాలు, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి ప్రజలు వినతులను ఇచ్చినారు. జిల్లావ్యాప్తంగా వివిధ రకాల సమస్యలపై మీకోసం కార్యక్రమానికి 31 ఫిర్యాదులు అందాయి.

## ఉత్తమ తహశీల్దారుగా అవార్డు అందుకున్న శ్రీ రామకృష్ణ



**అనుమసముద్రరి పేట జనవరి 27 (పార్తీప్రభ)** మండల తహసిల్దార్ డి శ్రీరామకృష్ణ కు ఉత్తమ తహసీల్దారుగా ఎంపికై ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. ఈ మేరకు ఉత్తమ తహసిల్దారుగా పురస్కారం పొందిన డి శ్రీరామకృష్ణను ఏఎస్ పేట మండల తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీ రామకృష్ణ కు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్లు డిటి సతీష్ ఆర్ ఐ మస్తాన్ వలీ వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సేవకుడు నిజ హీరో నందమూరి బాలకృష్ణ- ఆండ్రాజు శ్రీనివాసరావు.

**కలిదిండి జనవరి 27 (పార్త ప్రభ)** నటరత్న నందమూరి బాలకృష్ణకు సినీ రాజకీయ వైద్యరంగాలలో చేసిన సేవలను గుర్తిస్తూ,కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ అవార్డు పరిగణించడం పట్ల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఏలూరు జిల్లా,కలిదిండి మండలం, మట్టగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ, నందమూరి బాలకృష్ణ109 చిత్రాలలో విభిన్నమైన పాత్రలు పోషించి తెలుగు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు గారి కుమారుడిగా రాజకీయ రంగంలో ప్రవేశించి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ గా వేలాదిమంది క్యాన్సర్ రోగులకు మెరుగైన చికిత్స అందిస్తూ తెలుగు ప్రజల మన్నలను పొందారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం,అభివృద్ధి కమిటీ చైర్మన్ అండ్రాజు దుర్గారావు,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బల్లా రాజు, కోకా



తాతయ్య తిరుమాని గోపాలకృష్ణ,నల్లమోతు వెంకటేశ్వరరావు,తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

**మచిలిపట్నం జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీ వెలుగు విఓఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం పవన్ నాయుడు మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ తలపెట్టిన గ్రామీణ అభివృద్ధి లో మహిళల కు సేవలు అందిస్తున్న వెలుగు వివో ఏ ఉద్యోగులను తొలగించాలని గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో ని రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు సిఐటియు మండల ఉపాధ్యక్షులు టి చంద్రపాల్ మాట్లాడుతూ రోజురోజుకీ వివో ఏలపై భారం పెంచుతూ మానసిక వేదనకు గురి చేస్తున్నారని రోజుకి ఒక రకమైన వ్యాప్తో వివో ఏ జీవితాలతో ప్రభుత్వ అట్లాడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మండల కార్యదర్శి సిహెచ్ జయరావు ప్రభుత్వం మారినప్పుడల్లా వేలాది మందిని అక్రమంగా ఉద్యోగాల నుండి తొలగించడం పరిపాటిగా మారిందని నిబంధనలకు విరుద్ధంగా 4500



మంది అక్రమంగా తొలగించారని వీరిని వెంటనే విధులకు విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ కే సాంబ సొంటి భూలక్ష్మి వెంకటరమణ ప్రియాంక అండ్ భాగ్యలక్ష్మి విఏ ఎలు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తోంది- జిల్లా కలెక్టర్



**మచిలిపట్నం జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ లతో కలిసి మీకోసం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వారికి అందిన అర్జీలు సమగ్రంగా పరిశీలించి తగిన విచారణ జరిపి నాణ్యమైన పరిష్కారం చూపాలని, ప్రజల సంతృప్తి స్థాయి పెరగాలని అన్నారు. అందిన అర్జీలు గడువులోగానే పరిష్కరించాలన్నారు. ఏదో ఒక ఎండార్స్మెంట్ ఇచ్చి క్లోజ్ చేయడం వల్ల రీ ఓపెన్ అయ్యే అవకాశం ఉందని, అలాంటి వాటికి తావు లేకుండా సమగ్రంగా పరిష్కరించాలన్నారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ వివిధ శాఖలలో కోర్టు కేసులలో తీసుకోవలసిన చర్యలు పట్ల వెంటనే స్పందించాలని, కోర్టు ధిక్కరణ కేసులు రాకుండా చూసుకోవాలన్నారు రిటిపిటిషన్ లపై కోర్టు ఇచ్చిన తుది ఆదేశాలు అమలు చేయాలన్నారు. అర్జీల పరిష్కారంలో నాణ్యమైన పరిష్కారం రావడంలేదని అందువల్ల రీ ఓపెన్ అవుతున్నాయని, కొన్ని శాఖల్లో రీ ఓపెన్ అయినవి కూడా గడువు దాటిపోవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రీ ఓపెన్ కాకుండా చూడాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో ప్రభుత్వం ఇచ్చిన ప్రొఫార్మా అనుసరించాలని, కులం, ఉప కులం వివరాలుతో జారీ చేయవలసి ఉంటుందని తాసిల్దార్లకు సూచించారు. డిఆర్ఓ కే చంద్రశేఖర రావు మాట్లాడుతూ కలెక్టరేట్లో పీజీఆర్ఎస్ నోడల్ అధికారి అర్జీల పరిష్కారం గురించి కొంతమంది జిల్లా అధికారులకు ఫోన్ చేసినప్పుడు ఫోన్ ఎత్తడం లేదని తెలిసిందని, వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. వాట్సాప్ గ్రూపులో ఎప్పటికప్పుడు ఇస్తున్న ఇన్స్ట్రక్షన్స్ పట్ల అప్రమత్తంగా ఉండి అమలు పరచాలన్నారు. కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ సమస్య పరిష్కారం కాక ఒకే దరఖాస్తుదారు పలుమార్లు రావడం గమనించామని, ఆ విధంగా జరగరాదని, అర్జీదారునితో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకోవాలని అన్నారు. టాప్ టెన్ డిపార్ట్మెంట్లకు లాగిన్లు ఇస్తున్నట్లు, వీరు పరిష్కరించిన అర్జీలకు ఆడిట్ చేయవలసి ఉంటుందని, పరిష్కరింపబడిన ప్రతి అర్జీదారునికి ఫోన్ చేసి సమస్య పరిష్కారం అయిందా లేదా, ఎలా పరిష్కరించారు తెలుసుకోవాలన్నారు.

## విద్యారంగ సూచికలను నవీరించేందుకు చర్యలు




**ఇబ్రహీంపట్నం, జనవరి 27 (వార్తా ప్రభ ప్రతినిధి):–** యునిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ లో విద్యారంగ సూచికలను నవీకరించేందుకు ప్రత్యేక ప్రయత్నాలు చేపడుతున్నట్లు ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం (ఏబీపీ) సమన్వయకర్త శ్రీనివాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది సూచికలు నవీకరించలేదన్న విషయాన్ని గుర్తించామన్నారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచికలను సరైన లెక్కలు (సరైన గణిత ప్రమాణాలు) ఉపయోగించి ఎలా లెక్కించాలో ఆయన వివరణ ఇచ్చారు. కలెక్టర్ లక్ష్మీశ ఆదేశాల మేరకు అన్ని విద్యా సూచికలు సంపూర్ణత స్థాయికి చేరుకోవాలని నిర్దేశించారు. ఈ సూచికల నవీకరణ త్వరగా పూర్తి చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో సునీత శర్మ, ఎంఈవో – 1 సిహెచ్.పుష్పలత, ఎంఈవో – పి.రత్న శ్యామ్ బాబు , ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ వార్డెన్ కి ఉత్తమ సేవ పురస్కారం



**అనుమసముద్రంపేట జనవరి 27 (వార్తాప్రభ)** గణతంత్ర దినోత్సవం సందర్భంగా నెల్లూరులోని పేరేడ్ గ్రౌండ్ నందు జరిగిన 76 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విధి నిర్వహణలో వారి విధులను అంకితభావంతో నిర్వహించినందుకు గాను మండల కేంద్రమైన ఏఎస్పేటలోని బీసీ బాలుర సంక్షేమ అధికారి షేక్ గౌస్ బాషా కు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ వార్డెన్ గా పురస్కారం అందుకున్న షేక్ గౌస్ బాషాను హాస్టల్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## డిఎస్ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గోనెగండ్ల.జనవరి 26.(వార్తాప్రభ ప్రతినిధి)** :ఆదివారం నాడు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జడ్పీహెచ్ స్కూల్లో డిఎస్ఆర్ గ్రూప్ సిఎండి డాక్టర్ తాళ్లపాటి సుధాకర్ పిలుపుమేరకు రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులలో ప్రతిభను ప్రోత్సహించడానికి డిఎస్ఆర్ గ్రూప్ వారు "వర్తమానం,భవిష్యత్తు కాలాలలో గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యత" గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఈ పోటీలలో మొదటి బహుమతి రాజేంద్ర, రెండో బహుమతి బసమ్మ, మూడవ బహుమతి అంజలి గెలుచుకున్నారు. ఈ బహుమతులను విద్యార్థులకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ యజమాని శ్రీ కోటేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా టాప్ గ్రో ఫర్టిలైజర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రీజనల్ మేనేజర్ మల్లారి రాజశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం జనవరి 26,1950న అమల్లోకి వచ్చిన రోజు జ్ఞాపకార్థం భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. ఇది ప్రగాఢమైన గర్వం మరియు చారిత్రక ప్రాముఖ్యత కలిగిన రోజు, ఇది భారతీయులందరి హృదయాలలో ప్రతిష్టాత్మకమైన స్థానాన్ని ఆక్రమించిందని తెలిపారు. దేశభక్తిని పెంపొందించడానికి మరియు యువతరంలో పౌర చైతన్యాన్ని పెంపొందించడానికి పాఠశాలలు కీలక వేదికలుగా పనిచేస్తాయని తెలిపారు. మన దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు పోరాట ఫలితంగా ఈరోజు మనం స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నామని తెలిపారు. అటువంటి స్వాతంత్ర సమరయోధులను విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసప్ప, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జక్కంపూడి కాలనీ అంగన్ వాడీ కేంద్రం వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**భారత దేశ స్వతంత్ర సమర యోధులు దేశభక్తి నాయకులు వేష ధారణ లో అలరించిన చిన్నారులు**



**విజయవాడ పశ్చిమ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ రూరల్ ప్రాంతంలోని జక్కంపూడి కాలనీ లోని అంగన్ వాడీ కేంద్రం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ బాల బాలికలు దేశం స్వతంత్ర్య సమర యోధులు,సంఘ సేవకులు, వేష ధారణ లో ఎంతో అలరించారు. మహాత్మా గాంధీ,అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీ భాయ్,సర్దార్ వల్లభాయ్ పటేల్,మదర్ థెరిసా, సుభాష్ చంద్రబోస్, తదితరులవేష ధారణ లో చిన్నారు చూపరులను ఆకట్టుకున్నారు. గొల్లపూడి సెక్టారులో వై ఎస్ ఆర్ కాలనీ 219 నెంబర్ అంగన్వాడీ సెంటర్ టీచర్ బోర అనూరాధ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని. సుబ్బారావు, నాయకులునర్రా వాసు ,కాలనీ నాయకులుతోట కూర రాజు , ఆర్ ఆర్ రాజు, కాళ్ళు సత్యం, వియ్యపు రాంబాబు, అంగన్ వాడీ ఆయా సుకాలమ్మ,భవానీ, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి వెలుగులందించిన సైంటిస్ట్ థామస్ ఆళ్వా ఎడిషన్ కి ఘన నివాళులు




**విజయవాడ పశ్చిమ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సైంటిస్ట్ థామస్ ఆళ్వా ఎడిసన్ బల్బ్ కనిపెట్టి ప్రపంచానికి వెలుగులు ఇచ్చిన రోజు 1880 సంవత్సరం జనవరి 27వ తేదీ సందర్భంగా సోమవారం కోమలవిలాస్ సెంటర్ వద్ద ఎడిసన్ కి ఘన నివాళులు అర్పించారు. 53 వ,డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు అసోసియేషన్ జండా ఎగురవేశారు. భూ ప్రపంచానికి వెలుగులను ఇచ్చిన ఎడిసన్ సేవలు కొనియాడారు. చిరకాలం ఎడిసన్ సేవలను ప్రపంచం మరిచిపోదని అప్పాజీరావు తెలిపారు, ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు గుండు మహేష్, సత్యం, కిశోర్,. మాణిక్యం, రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విశిష్టత పై విద్యార్థులకు అవగాహన




**కలువాయి జనవరి 27 (వార్తాప్రభ)** 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలువాయి మండలంలోని శ్రీ శివ సాయి కళాశాల నందు భారత రాజ్యాంగం విశిష్టత అనే అంశంపై అం బేద్కర్ ధర్మపోరాట సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి ఇందులో గెలుపొందిన వారికి ఏడిపిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిజమాల ప్రసాద్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్ ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు విద్యార్థులకు రాజ్యాంగం ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాసులు సిఆర్ఎంటి నాగేశ్వరరావు ఏడిపిఎస్ నాయకులు రేవూరి శ్రీనివాసులు కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుంటుపల్లిలో కబ్జాకి గురవుతున్న జగమండ్రు వాగు

## లారీలతో పూడ్చివేత

## పూడ్చివేతన ఆపాలని కలెక్టర్ కు గుంటుపల్లి గ్రామస్థుల వినతి



**ఇబ్రహీంపట్నం, జనవరి 27 (వార్తా ప్రభ ప్రతినిధి):-** మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామంలో జగమండ్రు వాగు కబ్జా లారీట్లతో మట్టిని తరలించి వాగును కూచి వేస్తున్నారు. పూడ్చి వేతను వెంటనే నిలిపివేసి గ్రామ ప్రజలను ముంపు బారి నుంచి కాపాడాలని గుంటుపల్లి గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు విజయవాడ కలెక్టరేట్ లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ 1946 నుంచి ఇబ్రహీంపట్నం నుంచి సుమారు 180 కిలోమీటర్లు ప్రయాణించి కొల్లేరులో కలుస్తున్న మురుగు కాలువ (వాగు) నీరు గుంటుపల్లిలో నేడు పేదల ఇళ్లను ముంచెత్తే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలువ ఇప్పటికే చాలావరకు ఆక్రమణలకు గురై కుంచించుకుపోయిందన్నారు. దీంతో అకాల వర్షాలు, తుపాన్ లు, వరదలు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు పై నుంచి వచ్చే ప్రవాహాన్ని తట్టుకుని ప్రవహించే పరిస్థితి లేక ఎస్టీ, మైనార్టీ, ఎస్సీ, బీసీల గృహాలు ముంపునకు గురై ప్రజలు నానా అవస్థలు పడుతున్నట్లు వివరించారు. వాగు ఆక్రమణకు గురై కుచించుకుపోవడం వల్ల ఇళ్ల మధ్య డ్రెయినేజీల్లో మురుగు నీరు వాగులోకి వెళ్లే అవకాశం లేక ఇళ్ల మధ్యలో నిల్వ ఉండి దోమలు విజృంభించి రోగాల బారిన పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య ఇలా ఉంటే గత రెండు రోజుల నుంచి గుంటుపల్లి పంచాయతీ సిబ్బంది మిగిలి ఉన్న వాగును సైతం ఎర్రమట్టితో పూడ్చివేస్తున్నారని చెప్పారు. చుట్టుపక్కల ప్రజలు అభ్యంతరం తెలిపినా పట్టించుకోకుండా పొక్లెయిన్ తో ఇష్టానుసారంగా పూడ్చివేస్తున్నారని తెలిపారు. వర్షాలు, వరదలు, విపత్తులు సంభవించి ముంపునకు గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. కనుక వెంటనే వాగు పూడ్చి వేతను ఆపి, వాగుకు పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమావత్ వెంకటేశ్వర్లు, కోసూరి వెంకటేష్, ఎండి ఖయ్యూం భాష తదితరులు పాల్గొన్నారు.

# కే బి ఎన్ కళాశాల అధ్యాపకులు పవన్ కు ఎన్ ఎస్ ఎస్ మెరిటోరియస్ అవార్డు



**విజయవాడ పశ్చిమ, జనవరి 27:(వార్తా ప్రభ ప్రతినిధి)** కె.బి.ఎన్. కళాశాల కామర్స్ అధ్యాపకుడు డి.పవన్ కుమార్ చేసిన సేవలకు గుర్తింపుగా ఎన్ ఎస్ ఎస్ మెరిటోరియస్ అవార్డు లభించింది. ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చేతుల మీదుగా పవన్ ఈ అవార్డు అందుకున్నట్లు కేబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి తెలిపారు. విజయవాడలో ఇటీవల సంభవించిన వరదలు, దసరా ఉత్సవాలు, భవానీ దీక్షల విరమణ సందర్భాల్లో పవన్ చూపిన చొరవ, తన బృందాలతో సమర్థంగా నిర్వహించిన సేవాకార్యక్రమాలకు గాను ఈ అవార్డుకు ఎంపికయ్యారని ఆమె పేర్కొన్నారు. తమ కళాశాల అధ్యాపకుడు పవన్ కుమార్ కు ఈ అవార్డు లభించడం పట్ల కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు, హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు అభినందనలు తెలిపి, ఘనంగా సత్కరించారు.

# కార్మికులకు కనీస వేతనం 26,000 అందించాలి



**తొర్రూర్ జనవరి 27 (వార్తా ప్రభ).** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ), మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి. తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్వపల్లి వెంకన్నలు డిమాండ్ చేశారు. టీ యూ సి ఐ రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా నేడు తోరూర్ మున్సిపల్ ఆఫీసు ముందు కార్మికుల ధర్నా నిర్వహించి కమిషనర్ శాంత కుమార్ కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ 2016 లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పులు నేటికీ ఎందుకు అమలు చేయడం లేదని వారు అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకులు ధరలను దృష్టిలో పెట్టుకొని కార్మికుల వేతనాలు ప్రతినెల ఐదో తారీఖున ఇస్తూ 26000 ఇవ్వాలని అన్నారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ కార్మికుల జీవితాలను కొవ్వొత్తిలా కరిగించుకుంటున్న మున్సిపల్ నీ పర్మినెంట్ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంగళపల్లి రామస్వామి,నాయకులు కుమార్,ఉప్పలయ్య చంద్రమ్మ శివ నరసింహ సోమయ్య శేఖర్ మురళి,రాములమ్మ, నరసమ్మ యాకమ్మ సోమక్కలి తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ సి డి ఎం ఎ తో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# హెల్మెట్ ప్రాణాలను కాపాడుతుంది

## లియో హోండా ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన ర్యాలీ

## ర్యాలీలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎస్సై విజయలక్ష్మి మరియు పోలీసులు



**ఇబ్రహీంపట్నం జనవరి 27(వార్తా ప్రభ ప్రతినిధి):-** హెల్మెట్ ప్రాణాలను కాపాడుతుందని, ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు ఇబ్రహీంపట్నం ఎస్సై విజయలక్ష్మి. రిపబ్లిక్ డే సందర్భంగా లియో హోండా ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పశ్చిమ ఇబ్రహీంపట్నం నుండి ప్రారంభమైన ర్యాలీ ఇబ్రహీంపట్నం సెంటర్ మీదుగా కొండపల్లి పురవీధుల నుండి సాగుతూ గుంటుపల్లి మీదుగా ఇబ్రహీంపట్నం లోని లియో హోండా షోరూం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు ఎక్కువగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని హెల్మెట్ ధరించడం వలన ప్రమాద తీవ్రత తగ్గి ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు. సమాజ శ్రేయస్సుకు తమ వంతు బాధ్యతగా లియో హోండా యాజమాన్యం అవగాహన ర్యాలీ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. లియో హోండా అధినేత సారధి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అవగాహన కోసం పోలీసుల సౌజన్యంతో అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం పోలీస్, లియో హోండా సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కుప్పం నుండి బయల్దేరి యువగళం పాదయాత్ర తో వైసీపీ ప్రభుత్వం కుప్పకూలేలా చేసిన నారా లోకేష్ కి అభినందనలు.....

## తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా



**విజయవాడ పశ్చిమ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైసీపీ ప్రభుత్వం అరాచకాలు ఎండగడుతూ..2023 జనవరి 27 కుప్పం నుండి ప్రారంభమైన యువగళం పాదయాత్రతో వైసీపీ ప్రభుత్వం కుప్ప కూల్చిన పాదయాత్ర నేటికీ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతాఉల్లాహ్ తన కార్యాలయం ఖిద్మత్ ఘర్ వద్ద లోకేష్ అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహమ్మద్ ఫతావుల్లా మాట్లాడుతూ 11 ఉమ్మడి జిల్లాలు 27 నియోజకవర్గాలు 232 మండలాలు 2028 గ్రామాలకు మీదుగా 3132 కిలోమీటర్లు సాగిన యువగళం పాదయాత్ర తెలుగుదేశం పార్టీ రాజకీయ ప్రస్థానంలో ఒక ప్రత్యేకతను చాటుకుందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు భరోసా కల్పించిన యాత్ర యువగళం పాదయాత్ర అని అలాగే జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన నుండి విముక్తి కల్పించి నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేయడానికి యువగళం పాదయాత్ర దోహద పడిందన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నారని అలాగే నారా లోకేష్ ఇంకా ఉన్నత స్థానాల్లో ఉండాలని అల్లాను కోరుకుంటున్నానని ఆయన అన్నారు .తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా మాట్లాడుతూ మహిళలకు భరోసా కల్పించిన యాత్ర ఈ యువగళం పాదయాత్ర అని జగన్మోహన్ రెడ్డి పాలనలో మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నినదించిన యాత్ర యువగళం పాదయాత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో తమేం అన్సార్, జాహెద్, ఇమ్రాన్,సూకసి సరిత,శంకర్, హబీబ్, ఫిరోజ్, అలీ,మల్లీశ్వరి,రేష్మా, ముంతాజ్, వడ్డాది రవీంద్ర , దూండీ, ధన, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సరైన అవగాహనతో గర్భాశయ క్యాన్సర్ కు దూరం

## ప్రముఖ వైద్యురాలు కే గీతాదేవి





**విజయవాడ పశ్చిమ, జనవరి 27:(వార్తా ప్రభ ప్రతినిధి)** సకాలంలో గుర్తించడం, సరైన అవగాహన పెంచుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ ని అదుపులో ఉంచడం, కొన్ని సందర్భాల్లో నివారించడం కూడా సాధ్యమవుతుందని ప్రముఖ వైద్యురాలు కె.గీతాదేవి అన్నారు. ఆయుష్ హాస్పటల్ సహకారంతో కె.బి.ఎన్. కళాశాల యు.జి.సి, ఉమెన్ స్టడీస్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సర్వైకల్ అండ్ బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గీతాదేవి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నమోదయ్యే క్యాన్సర్ కేసుల్లో నాలుగో వంతు కేసులు మనదేశంలోనే నమోదవుతున్నాయని, ఈ విషయాన్ని గమనించి మహిళలు ఆరోగ్యం పట్ల పూర్తి శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. బ్రెస్ట్ అండ్ సర్వైకల్ క్యాన్సర్ లక్షణాలను గుర్తించడం, వ్యాక్సిన్ అందుబాటు, పాటించాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను గీతాదేవి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బాధ్యతలు, లక్ష్యాలు అంటూ మహిళలు తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తారని, దీనివల్లే వ్యాధులకు గురయ్యే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటున్నాయన్నారు. 'పాప్ స్మియర్' టెస్ట్ ద్వారా సర్వైకల్ క్యాన్సర్ ను ముందుగానే గుర్తించవచ్చన్నారు. హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా ఈ వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ యువతులు ఆరోగ్య విజ్ఞానం పెంచుకుని, తమతో పాటు తమ కుటుంబ ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఐక్యుఎసి కోఆర్డినేటర్ షమీమ్ పాల్గొన్నారు. ఉమెన్ స్టడీస్ సెంటర్ సమన్వయకర్తలు కె.స్వాతి, పి.స్వప్న కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో "77" ఫిర్యాదులు.



**విజయవాడ పశ్చిమ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యపరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపధ్యంలో ఈ సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి , "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 77 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 21, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 10, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 2, భూవివాదాలకు సంబంధించినవి 22, సైబర్ నేరాలకు సంబంధించినవి 1, వివిధ మోసాలకు సంబంధించినవి 6, దొంగతనాలకు సంబంధించినవి 1, కొట్లాటకు సంబంధించినవి 1, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 13, మొత్తం 77 ఫిర్యాదులును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

# 20 గ్యాస్ సిలిండర్లను సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు



**ఇబ్రహీంపట్నం జనవరి 27(వార్తా ప్రభ ప్రతినిధి):-** అక్రమంగా నిలువచేసిన 20 గ్యాస్ సిలిండర్లను విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. కాట్రగడ్డ శివరామకృష్ణ అనే గ్యాస్ సిలిండర్ల స్పేర్ పార్ట్స్ విక్రత వద్ద అక్రమంగా గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉన్నాయని సమాచారం అందుకున్న విజిలెన్స్ అధికారులు సోమవారం నాడు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో వివిధ కంపెనీలకు చెందిన 20 గ్యాస్ సిలిండర్లు లభించడంతో వాటిని సీజ్ చేసి రెవెన్యూ అధికారులకు అప్పచెప్పారు. సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

## వార్త ప్రభ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి



**తొర్రూరు జనవరి 27 (వార్తా ప్రభ)** 2025 నూతన సంవత్సర వార్తా ప్రభ తెలుగు దినపత్రిక క్యాలెండర్, తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ ఆధ్వర్యంలో తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి రెడ్డి చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, వార్తా ప్రభ తెలుగు దినపత్రిక దినదిన అభివృద్ధి చెందుతూ నూతన వరవడితో వార్తలు రాస్తూ ప్రజాధరణ పొందాలని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేయాలని, సమాజంలో నెలకొన్న అసమానతలు, అవినీతి అక్రమాలను, బయట పెడుతూ నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, నవతెలంగాణ రిపోర్టర్ తాటికొండ సదాశివరావు, మనం రిపోర్టర్ అంకం సురేష్ ఎస్ సిక్స్ రిపోర్టర్ పల్లె ఏకాంతం న్యూస్ నౌ రిపోర్టర్ కిరణ్ కుమార్ న్యూస్ ఇండియా పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వీరాంజనేయులు, అక్షర విజేత జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పల్లె దేవేందర్ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గోనెగండ్ల. జనవరి 26. (వార్తాప్రభ ప్రతినిధి) :** ఆదివారం రోజు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్ఎన్ఎస్ జడ్పీహెచ్ స్కూల్లో డిఎస్ఆర్ గ్రూప్ సిఎండి డాక్టర్ తాళ్లపాటి సుధాకర్ పిలుపుమేరకు రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులలో ప్రతిభను ప్రోత్సహించడానికి డిఎస్ఆర్ గ్రూప్ వారు "వర్తమానం,భవిష్యత్తు కాలాలలో గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యత" గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. టాప్ గ్రో ఫర్టిలైజర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు , ఉపాధ్యాయులు కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఈ పోటీలలో మొదటి బహుమతి మనోజ్, రెండో బహుమతి ముజమీల్, మూడవ బహుమతి అర్చన గెలుచుకున్నారు. ఈ బహుమతులను విద్యార్థులకు టాప్ గ్రో ఫర్టిలైజర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా టాప్ గ్రో ఫర్టిలైజర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు మాట్లాడుతూ మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం లభించిందని,అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని కాబట్టి ఏటా అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. గణతంత్ర రాజ్యం లేదా గణతంత్రం అనేది ఒక పరిపాలనా విధానం. ఇందులో రాజ్యాధికారం ప్రజలది, వారు ఎన్నుకున్న ప్రతినిధులది. గణతంత్ర రాజ్యంలో దేశం పరిపాలకులది కాకుండా ప్రజలందరి సొత్తు. ఈ పద్ధతిలో ఏ కుటుంబానికో, లేక సమూహానికో పరిపాలన మీద అపరిమిత అధికారాలు ఉండవు. విద్యార్థులందరూ చదువులలో మంచి ప్రతిభాపాటవాలు చూపి దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టాప్ గ్రో ఫర్టిలైజర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు నరసప్ప, భరత్, హనుమంతు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత



**ఇబ్రహీంపట్నం, జనవరి 27(వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి మాజీ సర్పంచ్ డాక్టర్ ఎం.వి.మోహన రావు 51వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన స్మృత్యర్థం 2023 – 24 విద్యా సంవత్సరం పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన జడ్పీ హైస్కూళ్ల విద్యార్థులకు సోమవారం ప్రోత్సాహక నగదు బహుమతులు, సర్టిఫికెట్లు, పుస్తకాలు, పతకాలు అందజేశారు. కొండపల్లి జడ్పీ బాలుర హైస్కూల్ లో ఇ.వి.బి.సత్యనారాయణ (ఇ.మీ) (560/600), బి.సాయి సత్యనారాయణ (తె.మీ) (488/600), కొండపల్లి జడ్పీ బాలికల హై స్కూల్ లో బి.ఉషారాణి (ఇ.మీ) (577/600), ఎస్.కె.షఫీనా (ఇ.మీ), (577/600), ఇబ్రహీంపట్నం జడ్పీ హైస్కూల్ లో కె.మనోజ్ కుమార్ (ఇ.మీ) (545/600), డి.విజయ్ రాజు (తె.మీ) (499/600) మార్కులు సాధించి బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ మామిడి సీతారామారావు, మామిడి అనురాధ, డాక్టర్ మామిడి రత్నమోహన రావు, పి.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు



**సంగం, జనవరి 27 (వార్తాప్రభ)** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం లో ఎస్సై రాజేష్ రోడ్డు భద్రతా మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ నుండి జాతీయ రహదారి వరకు మహిళలతో హెల్మెట్ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నియత్రణకు సహకరించి హెల్మెట్ ధరించాలని సూచించారు. మహిళలు రోడ్డు ప్రయాణాలు చేసే సమయం లో జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.

# జాతీయ స్థాయి ఐడియాథాన్లో పి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ డేటా సైన్స్ విద్యార్థి విజయకేతనం




**విజయవాడ పశ్చిమ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (అటానమస్)లో సోమవారం. కళాశాల డేటా సైన్స్ విభాగపు విద్యార్థి శ్రీ సాయి చరణ్ జాతీయ స్థాయి టెక్నికల్ఫెస్ట్ భాగంగా లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల నిర్వహించిన ఐడియాథాన్ పోటీలో మూడవబహుమతి సాధించినాడు. విద్యార్థి స్థానిక కళాశాల లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీవారు నిర్వహించినఐడియాథాన్ అనే టెక్నికల్ ఫెస్టో భాగంగా ప్రోగ్రామింగ్ అండ్ కోడింగ్ నైపుణ్యాలు, డేటా స్ట్రక్చర్స్ అండ్ అల్గోరిథంలసార్టింగ్, సెర్చ్, గ్రాఫ్ థియరీ మరియు డైనమిక్ ప్రోగ్రామింగ్ వంటి సమస్యల పరిష్కార పద్ధతులను అర్థం చేసుకోవడంద్వారా అల్గోరిథం ఆధారిత సవాళ్లలో పోటీ పడటానికి కోడ్ఫోర్స్, లీట్కోడ్, హ్యాకర్ రాంక్ వంటి ప్లాట్ఫారమ్లపరిజ్ఞానంను ఉపయోగిస్తూ, వెబ్ డెవలప్మెంట్ ఫ్రంటెండ్ అయిన హెచ్ టీ ఎమ్ ఎల్ , సీ ఎస్ ఎస్ జావాస్క్రిప్ట్ మరియు రియాక్ట్, యాంగ్యులర్వంటి ఫ్రేమ్ వర్క్ అదేవిధంగా బ్యాకెండ్ సర్వర్-సైడ్ లాజిక్ కోసం స్ప్రింగ్ బూట్తో నోడ్ జేయస్, డిజంగో, ఫ్లాస్క్,డేటాబేస్ నాలెడ్జ్ ఎస్ క్యూ ఎల్ మంగో డి.బి, ఫైర్బేస్, మొదలైనవి ఉపయోగిస్తూ, యాప్ డెవలప్మెంట్ అయిన మొబైల్డెవలప్మెంట్లో ప్రావీణ్యం చూపుతూ క్రాస్-ప్లాట్ఫామ్ టూల్స్, మెషిన్ లెర్నింగ్ ఏ ఐ లైబ్రరీలు, నెట్ వర్కింగ్, సైబర్సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ అండ్ అనలిటిక్స్, డేటా విజువలైజేషన్, రోబోటిక్స్, గేమ్ డెవలప్మెంట్, డిజిటల్డిజైన్ మరియు ప్రెజెంటేషన్ అండ్ కమ్యూనికేషన్ నైపుణ్యాలు గూర్చి పూర్తి సాంకేతికంగా ఆలోచనలను ప్రదర్శించడం,ప్రాజెక్టులను ప్రదర్శించడం ద్వారా మా విద్యార్థి సాయి చరణ్ ఈ విభాగంలో విజయం సాధించినాడు. డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ షేక్ అక్బర్ సాయి చరణకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు ఈవిధమైనటువంటి సాంకేతికపరమైన కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా వారిలోని సృజనాత్మకతకు మరింతపదునుపెట్టి వారి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి ఎంతో దోహదకారిగా ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈవిజయం సాధించడంలో సహకరించిన వంటి సిబ్బంది ఈ ఘనతలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రెసిడెంట్ శ్రీ చలవాది మల్లికార్జునరావు గారు, వైస్ ప్రెసిడెంట్ శ్రీ పొట్టి సురేంద్రకుమార్ , సెక్రటరీ డాక్టర్ సి.ఎ. చిట్టా అమర్ సుధీర్ , కళాశాల ట్రెజరర్ కాజా రాఘవయ్య ,జాయింట్ సెక్రటరీ గ్రంధి పవన్ కుమార్ , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యస్. శరవణ కుమార్ గారు, వైస్ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎ. పతంజలి శాస్త్రి , డాక్టర్ కె. సురేష్ , అధ్యాపకులు శ్రీమతి నవ్య శ్రీ, సురేష్, బుశ్రామరియు ఫాతిమాలు సాయి చరణ్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పేదలకు రగ్గులు పంచిన డా. కొల్లూరి




**పెడన,జనవరి 27 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి చిన్నా పెడనలోని భిక్షాటకులకు, పేదలకు, అమ్మ ఫుడ్ ఫౌండేషన్ లోని వృద్ధులకు 125 మందికి రగ్గులు బిస్కెట్ ప్యాకెట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి చిన్నా మాట్లాడుతూ తమ సంస్థ ఆప్స్ ప్రారంభించి రెండు సంవత్సరములు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు డా. కొల్లూరి. ఇకపై ఆప్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేయడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు డా. కొల్లూరి.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ఉపాధ్యక్షులు చిట్టూరి పశుపతినాథ్ బాబు, కొల్లిపర పూర్ణ ప్రదీప్ గుప్తా మండల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు జల్లూరి చిట్టి కోటయ్య సభ్యులు కొల్లూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత గణతంత్ర వేడుకల లో "ఉపాధ్యాయ సేవాదళ్" కు ప్రత్యేక సేవా పురస్కారం




**విజయవాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** 76 వ భారత గణ తంత్ర దినోత్సవ వేడుకల లో భాగంగా డెమొక్రటిక్ పి ఆర్ టి యు ఆంధ్ర ప్రదేశ్ అను బంధ విద్యా సామాజిక సేవా విభాగం ఉపాధ్యాయ సేవాదళ్ ప్రత్యేక సేవా పురస్కారానికి ఎంపికైనది. ఈ రోజు విజయవాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన గణ తంత్ర దినోత్సవ వేడుకల లో ఉపాధ్యాయ సేవా దళ్ విభాగం ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ అచ్చన శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. డాక్టర్ జి లక్ష్మీ షా నుండి ప్రత్యేక సేవా పురస్కారాన్ని. పొందారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అచ్చన శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సేవాదళ్ విభాగం లో దశాబ్ద కాలానికి పైగా సంతృప్తికరంగా పని చేశానని సామాజిక బాధ్యతలకు నిలబడే విధంగా సమాజంలో ఉపాధ్యాయుల పెరిగే విధంగా ఉపాధ్యాయ సేవా దళ్ అని విద్యా సామాజిక సేవా విభాగాన్ని రూపొందించిన వ్యవస్థాపకులు డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ,సేవాదళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు వరద బాధితుల సహాయ కేంద్రాలు ఉచిత స్టడీ మెటీరియల్ పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు పర్యావరణం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్మారక యంగ్ సైంటిస్ట్ అవార్డులు వంటి సేవా కార్యక్రమాల ను ప్రభుత్వం గుర్తించి అవార్డుని అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు సేవాదళ్ బాధ్యతను పెంచిందని రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంగా విద్యా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు....

**సేవాదళ్ కు తగిన గుర్తింపు ఇవ్వడం ముదావహం......**

**-డాక్టర్ డి శ్రీను వ్యవస్థాపకులు ఉపాధ్యాయ సేవాదళ్..**

పెద్దలు మార్గదర్శకులు విద్యా శాఖలో ఉన్నతాధికారి డి దేవానంద రెడ్డి స్ఫూర్తితో 13 సంవత్సరాల క్రితం మేము ప్రారంభించిన ఉపాధ్యాయ సేవాదళ్ మా ఉపాధ్యాయ సంఘానికి అనుబంధంగా విద్యా సామాజిక సేవా కార్యక్రమాలను. నిర్వహించడానికి ఏర్పాటు చేశామని ఈ సంస్థ గత 13 సంవత్సరాల లో ఐదు సార్లు ప్రభుత్వం చే ప్రత్యేక సేవ అవార్డు లను సాధించటం చాలా గర్వంగా ఉందని రాబోయే రోజుల్లో సమాజంలో ఉపాధ్యాయుల గౌరవం పెరిగే విధంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అవార్డు గ్రహీత ఏ. శ్రీనివాసు ను ఉమ్మడి కృష్ణాజిల్లా డెమొక్రటిక్ పిఆర్టి నాయకులు జీ.వీ.ఎస్, పెరుమాళ్ళు,నున్న రాంబాబు, మద్రి ప్రభాకర్ పి నాగరాజు, పి సుబ్రహ్మణ్యం, పి కుమార్ రాజా, బి జమలయ్య, యన్ .జోజయ్య తదితరులు అభినందనలు తెలిపారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సెంటర్ లో గణతంత్ర వేడుకలు



**పెనుగంచిప్రోలు,జనవరి 27 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు లోని డౌన్ సెంటర్లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గణ తంత్ర వేడుకలు నిర్వహించిన జై భీమ్ యూత్ సభ్యులు.ఈ కార్యక్రమంలో దార. నాగేశ్వరరావు, జంగం. కాళ్లే శ్వరరావు, జొన్నలగడ్డ. సత్యం, దుడ్డ, వినయ్, ముక్కు, సీతమ్మ, గేరా, నవీన్, పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ రన్నర్ రేమల్లె హై స్కూల్



**హనుమాన్ జంక్షన్,జనవరి 27 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేమల్లె గన్నవరం డివిజనల్ లెవెల్ సీనియర్ వాలీబాల్ రన్నర్, జూనియర్ వాలీబాల్ రన్నర్ గా నిలిచినటువంటి విద్యార్థినీ విద్యార్థులు ను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. నన్నే పాములు లోదర్వాల్ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని వారి మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.గ్రామ ప్రముఖులు కలపాల రాధాకృష్ణ, యనమదల సుధాకర్, యనమదుల సాంబశివరావు, మరియు ఎస్ఎంసి కమిటీ చైర్మన్ సొదిమెళ్ళ శ్యామ్ లు విద్యార్థులకు మంచి శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయుడు దేవరపల్లి వెంకటేశ్వరరావును అభినందించారు. కార్యక్రమానికి ఉపాధ్యాయులు దారపరెడ్డి భాస్కరరావు, వెలమర్తి రవిబాబు,జవ్వాది పద్మ, ఎన్ సువర్చల తదితరులు పాల్గొన్నారు.

# బాలోత్సవం చిత్రలేఖన విభాగంలో విజేత అప్పనవీడు



**హనుమాన్ జంక్షన్, జనవరి 27 (వార్తాప్రభ) :** 5 వ హేలాపురి బాలోత్సవం లో నిర్వహించిన వివిధ పోటీల్లో చిత్రలేఖనం సీనియర్స్ విభాగంలో తొమ్మిదో తరగతి చదువుతున్న లావు సౌజన్య మొదటి బహుమతి సాధించింది. నిన్న జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారబోయిన కోటేశ్వరరావు చేతుల మీదగా అందించారు. విద్యార్థిని సౌజన్య, డ్రాయింగ్ మాస్టారు రజినీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యా రాలు తోట పుష్పవతి లను ఎంఈఓ నరసింహమూర్తి, డివి రమణ అభినందించారు. తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# నిరుపేద మహిళలకు ఆర్థిక సహాయం చేసిన ఆర్యవైశ్యులు



**నందిగామ,జనవరి 27 (వార్తాప్రభ) :** ఆర్యవైశ్య సంఘ నాయకుడు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని నిరుపేద ఆర్యవైశ్య మహిళా వందనపు సావిత్రికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ఆర్యవైశ్య సంఘ నాయకులు 30 వేల ఆర్థిక సహాయం మరియు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు మారం వెంకటేశ్వరరావు, మహంకాళి వెంకన్న గురుస్వామి,వనమా బుల్లెబ్బాయి,పబ్బతి జనార్దన్ రావు,కొత్తూరు రవీంద్రనాథ్,మట్టపల్లి అనిల్ కుమార్, గోపు ప్రతాప్ కుమార్, చింతలపూడి రమణ, మహంకాళి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహావీర్ మెమోరియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కి ఉత్తమ పెర్ఫార్మన్స్ పురస్కారం



**గుంటూరు, జనవరి 27 (వార్తాప్రభ) :** 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సంవత్సరం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఉత్తమ ప్రతిభ కనబరచినందుకు మా కళాశాల ప్రిన్సిపాల్ జి జయ లక్ష్మి ని అభినందిస్తూ జిల్లా కలెక్టర్ యస్ నాగ లక్ష్మి పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన గణతంత్ర కార్యక్రమంలో ప్రశంసా పత్రం మరియు జ్ఞాపిక ను అందించినట్లు మహా వీర్ మెమోరియల్ జైన్ విద్యాసంస్థల సెక్రటరీ & కరస్పాండంట్ షా లలిత్ కుమార్ జైన్ చెప్పారు. పురస్కారం పొందిన ప్రిన్సిపాల్ గారికి ఈరోజు కళాశాల లో సెక్రటరీ గారు ఘనంగా సన్మానించారు. అధ్యాపక బృందాన్ని కలుపుకుంటూ, విద్యార్థుల భవిష్యత్తు కొలమానమే లక్ష్యం గా విద్యాసంస్థని ముందుకు తీసుకెళ్తున్న జయలక్ష్మి గారి కృషి గొప్ప విషయమని, ప్రతి ఒక్క అధ్యాపకులు సంస్థ అభివృద్ధి లో ముందడుగు వేస్తేనే, విద్యార్థులు అభివృద్ధి బాటలో పయనిస్తారని పేర్కొన్నారు. పురస్కార గ్రహీత మాట్లాడుతూ కళాశాల లో చదివే విద్యార్థుల లో మట్టిలో మానిక్యాలు ఉంటారని, వారిలో వున్న ప్రతిభ గుర్తించి ప్రోత్సాహం ఇస్తే గొప్ప స్థితికి చేరుకుంటారని, సెక్రటరీ గారి ప్రోత్సాహం నన్ను ఇంత దూరం తీసుకువచ్చిందని వారికి నా హృదయ పూర్వక నమస్కారాలని చెప్పారు.మనం విద్యా బోధన చేసిన విద్యార్థులు జీవితాలలో ఉన్నత స్థానాన్ని చేరుకున్నప్పుడు కలిగే అనందం చాలా విలువైనదని, అటువంటప్పుడే ఈ అధ్యాపక వృత్తి కి పూర్తిగా న్యాయం చేసిన వాళ్ళమవుతామని పేర్కొన్నారు.కార్యక్రమం లో కళాశాల డిగ్రీ ప్రిన్సిపాల్ అంజయ్య మరియు ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు ప్రిన్సిపాల్ ని అభినందించారు

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

● మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వద్దు ● ఎం వి ఇన్స్పెక్టర్ యం వి ఎన్ రాజు



**జగ్గయ్యపేట,జనవరి 27 (వార్తాప్రభ) :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో చేగు,తపోవన్, లిటిల్ ఏంజెల్స్ ప్రైవేటు పాఠశాలల్లో సోమ వారం నాడు రోడ్డు భద్రత అంశంపై విద్యార్థులతో వ్యాసరచన పోటీలను నిర్వహిం చారు. దానిలో భాగంగానే విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన పెంపొందించే విధంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవియన్ రాజు కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవియన్ రాజు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, స్కూళ్లకు వెళ్ళేటప్పుడు వచ్చేటప్పుడు, రోడ్లు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పిల్లలకు తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు చెబుతూ ఉండాలని ఆయన అన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంచే విధంగా స్కూళ్లలో విద్యార్థులకు పలు కార్యక్రమాలు చెప్పట్టాలని స్కూళ్ల యాజమాన్యాన్ని కోరారు. కొంతమంది మైనర్ పిల్లలు బైక్ లను నడుపుతున్నారని, వారికి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించినట్లు తెలుస్తుందన్నారు. ఏదైనా జరగారని ప్రమాదం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. మైనర్ పిల్లలకు వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమని, వాహనం నడుపుతూ పట్టుబడితే పిల్లలమీద కేసులు పెట్టడమే కాకుండా వాళ్ల తల్లిదండ్రులపై కూడా కేసులు పెట్టి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూళ్ళ యాజమాన్యం పాల్గొన్నారు.

# ఎలక్ట్రీషన్ కార్మికులకు అండగా ఉంటాం

● రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




**నందిగామ,జనవరి 27 (వార్తాప్రభ) :** ప్రైవేట్ ఎలక్ట్రిషన్ కార్మికుల కోసం కమ్యూనిటీ భవనం ఏర్పాటుకై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హామీ ఇచ్చారు. సోమవారం నేషనల్ ఎలక్ట్రిషన్ డే సందర్భంగా పట్టణ ఎలక్ట్రిషన్ కార్మికుల సంఘ అధ్యక్షులు ఇంటిమాల ఆనంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ప్రత్యేక అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ అధికారం ఉన్న లేకపోయినా తెలుగుదేశం పార్టీకి, మాకు ఎలక్ట్రిషన్ సోదరులు అండగా ఉన్నారన్నారు. వారికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నందిగామ పర్యటనలో ఎలక్ట్రిషన్ సోదరులు అందించిన సహకారం మరువలేనిది అని ఆమె కొనియాడారు. అదే విధంగా గత ప్రభుత్వ పాలనలో ఎలక్ట్రిషన్ సోదరులు పూటగడవని స్థితికి చేరుకున్నారని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,ఎలక్ట్రిషన్ కార్మికుల సంఘ నాయకులు,ఎలక్ట్రిషన్ కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థినులను చైతన్య పరిచేందుకే ప్రోత్సాహకాలు

● కేటీఆర్ మహిళా కళాశాల కార్యదర్శి పర్వతనేని నిర్మల



**గుడివాడ, జనవరి 27 (వార్తాప్రభ) :** తాను చదువుకున్న కళాశాలలో అత్యున్నత ప్రతిభ కనపర్చిన విద్యార్థినులకు తన తండ్రి పేరిట నగదు, మెడల్, ప్రశంసా పత్రాలను అందచేయడం అభినందనీయమని కే. టి. ఆర్. మహిళ కళాశాల కార్యదర్శి పర్వతనేని నిర్మల అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ పామర్తి లీలావతి మహిళా కళాశాల లో మెడల్స్, ప్రశంసా పత్రాలను, నగదు ను తన తండ్రి స్వర్గీయ పామర్తి హరినారాయణ ఛారిటబుల్ ట్రస్ట్ పేరున అందచేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రిన్సిపాల్ కె. సుష్మ మాట్లాడుతూ పూర్వ విద్యార్థిని లీలావతి చేసే సేవలు విద్యార్థులలో స్ఫూర్తి ని పెపొందిస్తాయని ప్రశంసించారు.ఇంటర్ లో డి. నిఖితశ్రీ, ఆర్. వర్షిత ప్రథమ, ద్వితీయ స్థానాలు, డిగ్రీ లో కె. శ్రావణి, సి. హెచ్. కృష్ణ వేణి తొలి రెండు స్థానాలు సాధించారు. ప్రథమ బహుమతి నగదు వెయ్యినూటపదహార్లు, ద్వితీయ బహుమతి అర్థ వెయ్యి నూట పదహార్లు, మెరిట్ సర్టిఫికెట్, మెడల్స్ సెక్రటరీ, ప్రిన్సిపాల్స్ చేతుల మీదుగా అందచేశారు. విద్యార్థినులు కృతజ్ఞతలు తెలియచేశారు. భవిష్యత్ లో మీరు కూడా ఉన్నతంగా స్థిరపడి చదువు కున్న కాలేజీ కి సేవలు అందించాలని, గురువు లకు ప్రత్యామ్నాయం ఈ భూమి పై లేదని డాక్టర్ లీలావతి విద్యార్థులకు తెలిపారు.

# ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంది

● మండలంలో ఏం.ఎల్.ఏ.చే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**నందిగామ,జనవరి 27 (వార్తాప్రభ) :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఎజెండాగా ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని ప్రభుత్వం విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు.సోమవారం మండల పరిధిలోని గ్రామాలలో పలు సిసి రోడ్ల ప్రారంభోత్సవం మరియు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సౌమ్య శంకుస్థాపన చేశారు. చెరువు కొమ్ముపాలెం,కొత్త బెల్లంకొండ వారి పాలెం, పెద్దవరం గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు క్రింద 35 లక్షల రూపాయల సిసి రోడ్లు మరియు 193 లక్ష రూపాయల కోనాయపాలెం (కాట్రేన్పల్లి - పెద్దావరం) బండిపాలెం గ్రామం బీటి రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. క్రక్స్ బయోటెక్ కంపెనీ వారి సహకారంతో కొత్త బెల్లంకొండ వారి పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన మంచినీటి వాటర్ ప్లాంట్ ను సౌమ్య ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో ని పలువురు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దీక్షా స్వాములతో నగర సంకీర్తన...



**పెనుగంచిప్రోలు,జనవరి 27 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామం లో శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దీక్ష స్వాములు గ్రామ పురవీధుల్లో జ్యోతి, నగర సంకీర్తన కార్యక్రమాన్నిఆదివారం నిర్వహించారు, పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన మోదుగుల. కృష్ణ గురుస్వామి, సీపాలశెట్టి కాశీ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ జ్యోతి నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అనిగండ్లపాడు దీక్ష గురు స్వాములు మరియు పెనుగంచిప్రోలు దీక్ష స్వాములు పాల్గొన్నారు

# బెస్ట్ సీనియర్ అసి స్టెంట్ గా అనిత



**పెనుగంచిప్రోలు,జనవరి 27 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల తహసీల్దార్ కార్యాలయం లో సీనియర్ అసి స్టెంటు గా విధులు నిర్వహించుతున్న వడ్లమూడి,అనిత కు 76 వ గణ తంత్ర దినోత్సవం సందర్భంగా నందిగామ డివిజన్ రెవిన్యూ అధికారి బాలకృష్ణ బెస్ట్ సీనియర్ అసి స్టెంటు, మెరిటోరియస్ సర్టిఫికెట్ అందజేశారు, మండల తహసీల్దార్ లక్ష్మి శాంతి, రెవిన్యూ సిబ్బంది, మండల ప్రజలు ఆమె కు అభినందనలు తెలిపారు.

# గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్.పి.పి మార్కపూడి గాంధీ



**పెనుగంచిప్రోలు,జనవరి 27 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలంలోనీ అనిగండ్లపాడు గ్రామంలో ఎస్సీ కాలనీ పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పాఠశాల చైర్మన్ ఒగ్గు తిరుపతమ్మ అధ్యక్షతన, హెచ్ ఎమ్ శెట్టిపోగు రాము ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్ పి పి మార్కపూడి గాంధీ పాల్గొని గణతంత్ర విశిష్టత గురించి తెలియ జేశారు. అనంతరం పాఠశాలకు 25 కుర్చీలు ఇచ్చారు.పాఠశాల అభివృద్ధి కి సహకరిస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో జడ్ పి టీ సి ఊట్ల నాగమణి, సర్పంచ్ బోశెట్టి,జ్యోతిబ్రాహ్మం , ఎమ్ పి టి సి దోసపాటి దానయ్య, రామారావు,సొసైటీ కో ఆప్షన్ సభ్యులు జన్మియా, బ్రహ్మం, గ్రామ పెద్దలు కనకపూడి భాస్కర్ రావు గ్రామ ప్రజలు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉత్సవ విగ్రహాలు బహుకరణ



**పెడన,జనవరి 27 (వార్తాప్రభ) :** పెదకరగ్రహారం గ్రామంలోని శ్రీ లక్ష్మీనంసింహ స్వామి దేవస్థానము నందు సోమవారం గూడూరు మండలం ముక్కొల్లు గ్రామ సర్పంచ్ సమ్మెట జయవర్ధనే కుటుంబ సభ్యుల ద్వారా ఉత్సవ విగ్రహాలు బహుకరించారు. వైస్సార్సీపీ పెడన నియోజకవర్గ సమన్వయ కర్త ఉప్పాల రమేష్ (రాము ) పాల్గొని పూజలు నిర్వహించారు.గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూదనరావు పెడన ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు పర్ణం పెదబాబు మాజీ స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు ఎంపీటీసీ యరపతనేని శ్రీనివాసరావు సర్పంచ్ లంకా సుబ్రహ్మణ్యం చంద్రలీల జంపన అవినాష్ రమాదేవి మండల యువత అధ్యక్షులు జక్కా రాజేష్ పాల్గొన్నారు.

# 29న త్రిపురనేని రామస్వామి శతజయంతి సభ

**గుంటూరు, జనవరి 27 (వార్తాప్రభ) :** కవిరాజు త్రిపురనేని రామస్వామి 'సూత పురాణం' రాసి శత వసంతాలు అయిన సందర్భంగా కవిరాజు త్రిపురనేని రామస్వామి సాహితీ సమితి ఆధ్వర్యంలో శత వసంతాల వేడుక ఈ నెల 29న బుధవారం ఉదయం 10 గంటలకు జెకెసి కళాశాల ఆడిటోరియంలో జరుగుతుందని సాహితీ సమితి కార్యదర్శి వల్లూరి తాండవకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో ప్రసిద్ధ సాహితీవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత డాక్టర్ దేవరాజు మహారాజు, ప్రజాసాహితీ ప్రధాన సంపాదకులు కొత్తపల్లి రవిబాబులకు పురస్కార ప్రదానం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సాహితీ సమితి గౌరవాధ్యక్షులు గద్దె మంగయ్య అధ్యక్షత వహిస్తారు. పూర్వాధ్యక్షులు బైరపనేని నరేష్ స్వాగతం పలుకుతారు. సమితి అధ్యక్షులు ఆలోకం పెద్దబ్బయ్య, జొన్నలగడ్డ రామారావు, సమితి పూర్వ అధ్యక్షులు, ప్రస్తుత ఉపాధ్యక్షులు రావెల సాంబశివరావు, కార్యదర్శి వల్లూరి తాండవకృష్ణ పురస్కారాలు ప్రదానం చేస్తారు. ఈ సందర్భంగా చిట్టినేని లక్ష్మీనారాయణ దర్శకత్వం వహించిన 'కవిరాజు విజయం' సాహితీ పద్యరూపకం ప్రదర్శిస్తారు. సభా కార్యక్రమంలో పివి రమణ బృందం కవిరాజు గీతాలాపన చేస్తారని ఆయన వివరించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలను పగడ్బంధీగా నిర్వహించాలి: జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి



**అమలాపురం,జనవరి 27 (వార్తాప్రభ) :** ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్, థియరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి కమిటీ సభ్యులకు సూచించారు సోమవారం ఇంటర్మీడియట్ బోర్డు ఎగ్జామినేషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా జాయింట్ కలెక్టరు అధ్యక్షతన నిర్వహిం చారు.మార్చి 2025 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు లైన్ విభాగాల అధిపతుల సమన్వయం తో ప్రశాంత వాతావరణంలో ఎటువంటి పేపర్ లీకేజ్ లకు మాల్ ప్రాక్టీసులకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు, ప్రాక్టికల్ ,థియరీ నిష్పక్షపాతంగా, శాంతి యుతంగా క్రమబ ద్ధంగా నిర్వహించాలన్నారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మూడు దశల్లో నిర్వహించబడ తాయన్నారు.జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 10 నుంచి 20వ తారీకు వరకు ఒకేషనల్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 5 నుండి 20వ తారీకు వరకు రెండు సెషన్స్ లో నిర్వహించబడతాయన్నారు. ఒక సెషన్ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వం-కు మరొకటి మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తారన్నారు. సీసీ కెమెరాలు పరివేక్ష ణలో ప్రాక్టికల్ థియరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్య సిబ్బంది ఫస్ట్ ఎయిడ్ క్యాంపులను నిర్వహించాలని పంచా యతీ మున్సిపల్ అధికారులు త్రాగునీరు పారిశుద్ధ్య ఏర్పాటు చేయాలని ట్రాన్స్కో వారు నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను కొనసాగించాలని ఆదేశించారు. రాత పరీక్షలు మార్చి ఒకటో తేదీ నుండి 20వ తేదీ వరకు జరుగుతాయ న్నారు. ఏపీఎస్ఆర్టీసీ వారు రెసిడెన్షియల్ పాఠశాల వద్ద రద్దీ కలిగిన పరీక్షా కేంద్రాల రూట్లులో బస్సులు నడపాలని ఆదేశించారు. ప్రతిరోజు రాత పరీక్ష పేపరు, మీడియం,సబ్జెక్టులు వారీగా లాటరీ విధానంలో ఎంపిక చేయబడు తుందని తెలిపారు. కమిటీ అధికారులకు ఏవైనా రిక్వైర్మెంట్లు ఉన్నట్లయితే జిల్లా కలెక్టరు వారికి నివేదిస్తే ఆయా శాఖల ద్వారా వాటిని సమకూరుస్తారని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి ఇంటర్మీడియట్ బోర్డు కన్వీనర్ వి.సోమశేఖర రావు,కమిటీ సభ్యులు డిఎంహెచ్వో దుర్గారావు దొర,ఆర్టీసీ మేనేజర్ శ్రీనివాసు పోలీసు అధికారి, ట్రాన్స్కో ఈ ఈ రవికుమార్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో సరికొత్త అధ్యాయం 'యువగళం' పాదయాత్ర

● యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తి కావడంతో.. మంత్రి లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. మంత్రి లోకేష్ స్ఫూర్తితోనే రాజకీయంగా ముందుకు వెళతానని పునరుద్ఘటించిన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** యువగళం పాదయాత్రతో టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఏపీలో సరికొత్త అధ్యాయం సృష్టించారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తి కావడంతో మంత్రి లోకేష్ కు ఎమ్మెల్యే రాము శుభాకాంక్షలు తెలిపారు. ఐటీ, మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఒక సామాన్య వ్యక్తిగా పాదయాత్ర చేసి ఈ రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి యువ నేత లోకేషే కీలక పాత్ర పోషించారు అని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రాష్ట్రంలో 5కోట్లమంది ఆశలు, ఆశయాలను ప్రతిబింబిస్తూ కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి 2023 జనవరి 27వతేదీన పాదయాత్రగా ప్రజల్లోకి వెళ్లిన యువనేత నారా లోకేష్ యువగళంతో రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్నే మార్చేశారన్నారు. 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర రాష్ట్ర ప్రజల ఆశీస్సులు, అపూర్వ ఆదరణ మధ్య యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. యువగళం సాగిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90చోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించారంటే పాదయాత్ర ఎంతటి తీవ్రమైన ప్రభావాన్ని చూపిందో అర్థం చేసుకోవచ్చన్నారు. లక్షలాది ప్రజలు నేరుగా యువనేతను కలుసుకుని కుటుంబసభ్యుడిలా భావించి తమ బాధలు చెప్పుకుంటూ యువనేతకు జనం నీరాజనాలు పట్టారన్నారు. సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన మంత్రి లోకేష్ కూటమి ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే రాము కొనియాడారు. మంత్రి లోకేష్ స్ఫూర్తితోనే రాజకీయంగా ముందుకు వెళతానని ఎమ్మెల్యే రాము పునరుద్ఘటించారు.

# ఎమ్ ఆర్ ఓ లక్ష్మీ కళ్యాణి కి అభినందనల సన్మానాల వెలువ





**విస్సన్నపేట,జనవరి 27 (వార్తాప్రభ) :** స్థానిక మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణికి నీటి సంఘం ఎన్నికలలో తమ ప్రతిభతో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించినందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయిలో ఉత్తమ ఎమ్మార్వో గా అవార్డు సాధించినందుకు పలువురు ఘన సన్మానసత్కారాలతో అభినందనలు తెలిపారు. టిడిపి రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దే) టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను), జిల్లా నాయకులు రాయల సుబ్బారావు, తెల్లదేవరపల్లి టిడిపి సీనియర్ నాయకులు రాయల సురేష్ (రాజా), మ-ంత్తం శెట్టి వంశీ, పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగు బండి ఎన్ వి గిరిధర్ ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షులు కుక్కడపు శ్రీనివాసరావు, గోళ్ళ జగదీష్, వాసవి క్లబ్ సీనియర్ లీడర్ కుక్కడపు సతీష్, శ్రీ రామ్ సాయి హార్డ్వేర్ అధినేత జువ్వ అప్పారావు, ఏలూరు జిల్లా బిజెపి మోర్చా అధ్యక్షులు నెక్కలపు వెంకటేశ్వరరావు తదితరులు విడివిడిగా ఫ్లవర్ బొకేలతో ఇంటీరియర్ మొక్కలతో పట్టు శాలువాలుతో సుగంధాది పరిమళాలు వెదజల్లే పూలదండలతో భారీ ఎత్తున సన్మానాలు నిర్వహించారు

# గుడివాడ హెచ్.ఓ. వద్ద బి.పి.ఇ.ఎఫ్ ద్వైవార్షిక మహాసభ..




**గుడివాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** స్థానిక హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు జనవరి 26 న భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారి ద్వైవార్షిక మహాసభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ సెక్రెటరీ చుండి వెంకయ్య హాజరైనారు. వీరితోపాటు వివిధ విభాగాల సర్కిల్ సెక్రెటరీలు హాజరైన ఈ సమావేశంలో వివిధ కేటగిరీలలో పనిచేయుచున్న గుడివాడ డివిజన్ పోస్టల్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్య అతిథి వెంకయ్య మాట్లాడుతూ 8వ పే కమిషన్ కోసం భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ విశేష కృషి చేసిందని తద్వారా ఎటువంటి పోరాటాలు లేకుండానే భారత ప్రభుత్వం ఎనిమిదవ వేతన సంఘాన్ని ఏర్పరిచిందని, ఇందువలన రానున్న కాలంలో జీతభత్యాల పెరుగుదల లో వ్యత్యాసం ఎక్కువ ఉండనున్నదని పేర్కొన్నారు. రానున్న మెంబర్షిప్ వెరిఫికేషన్ లో సభ్యులందరూ చురుకుగా పాల్గొనాలని వెంకయ్య పిలుపునిచ్చారు. తరువాత జరిగిన ఎన్నికల ప్రక్రియలో భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ క్లాస్-3 డివిజనల్ సెక్రటరీగా బీవీ కృష్ణారావు ని పోస్ట్మాన్ గ్రూప్ డి, కేటగిరిలో సెక్రటరీగా ఎన్ ఎలీషా రాజు ని మరియు గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగుల విభాగానికి పి సిద్ధార్థ ను సెక్రటరీలు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వందేమాతరంతో ప్రారంభించిన ఈ సభ జనగణమన గీతంతో, యు రారాజు వందన సమర్పణతో ముగించారు.

# బాల ఛాత్రాలయలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వాకర్స్ అధ్యక్షులు డివిఎస్..



**గుడివాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ధనియాలపేటలోని ప్రణవాశ్రమం పర్యవేక్షణలోని త్రివిక్రమ బాలఛాత్రాలయలో రిపబ్లిక్ డే వేడుకలు సందడిగా జరిగాయి. ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్థైర్యచైతన్యానంద స్వామి భరతమాత చిత్రాపటానికి పూజాది కాలు నిర్వహించారు. గుడివాడ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డివి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఛాత్రాలయ విద్యార్థులకు ఎగ్జామినేషన్ ప్యాడ్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ కోశాధికారి చలువాది వెంకట మోహనరావు, వాకర్స్ నేతలు పామర్తి కేశవరావు, ఎంవి శేఖర్, ఛాత్రాలయ మేనేజర్ రామధేని వేణుబాబు, ఛాత్రాలయ ప్రోత్సాహకులు డిఆర్బి ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ జిల్లా ట్రెజరర్ మామిళ్ళపల్లి చిన్న నారాయణరెడ్డి ఛాత్రాల య విద్యార్థులకు గణతంత్రదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కృష్ణ మందిరం వద్ద నెహ్రూ మిత్ర మండలి రిపబ్లిక్ డే



**గుడివాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** స్థానిక ఏలూరురోడ్లోని కృష్ణమందిరం వద్ద నెహ్రూ మిత్ర మండలి ఆధ్వర్యాన ఘనంగా గణతంత్ర దినోత్సవవేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్ర మండలి కన్వీనర్ పెద్దిబోయిన వెంకటేశ్వర రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో లోయ శివాజీ, పల్లెబాట రాజా, లోయ గోపాలరావు, లోయ శ్రీనివాసరావు, గొరిపర్తి ప్రసాద్, మెకానిక్ అక్బర్, లోయ సత్యనారాయణ, లోయ చిన్న, వీర్ల వెంకటేశ్వరరావు, చిదరబోయిన సీతయ్య, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దిబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్యక్ర మంలో పాల్గొన్న నెహ్రూ మిత్రమండలి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఏపి దేవాలయ ధర్మసంస్థల వ్యవస్థాపక ధర్మకర్తల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**మైలవరం,జనవరి 27 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ దేవాలయ దర్మసంస్థల వ్యవస్థాపక ధర్మకర్తల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది.మైలవరం పట్టణంలోని ఎస్వీఎస్ కళ్యాణమండపంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర నూతన కమిటీ ఏకగ్రీవంగా ఏర్పడింది.ఈ కమిటీ గౌరవ అధ్యక్షులుగా పూసపాటి అశోక్ గజపతిరాజు(శ్రీ వరాహ నరసింహ స్వామి దేవస్తానం, సింహాచలం), ముఖ్య సలహాదారుగా యస్.వి సుధాకరరావు(శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం, ద్వారకాతిరుమల, చిన్న తిరుపతి), అధ్యక్షులుగా మురళీ కృష్ణా రెడ్డి(శ్రీ కోదండరామ స్వామి ఆలయం, బుచ్చిరెడ్డి పాలెం), కార్య నిర్వాహక అధ్యక్షులుగా డా. కోపల్లి హనుమంతరావు(ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్, మచిలీపట్నం), ఉపాధ్యక్షులుగా డా.కామినేని పట్టాభిరామయ్య,(శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం, కైకలూరు), మన్నెం లక్ష్మీనాదరెడ్డి(శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం, నెల్లూరు), ఇనుగంటి వెంకట రోహిత్(అన్నవరం దేవస్థానం),జనరల్ సెక్రటరీగా వంకేశ్వరం ఆదినారాయణ రావు,(శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం, పమిడిపాడు), జాయింట్ సెక్రటరీగా శ్రీనివాసరావు (శ్రీ వీరాంజనేయస్వామి ఆలయం, విజయవాడ), కోశాధికారిగా కౌతా సుబ్బారావు (కౌతా వారి సత్రం, విజయవాడ), ఎక్జిక్యూటివ్ నెంబరుగా పైడా ప్రసాద్ (పైడావారి సత్రం,కాకినాడ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# భక్తితత్వం సమానత్వాల సమ్మిళితమే ఆముక్తమాల్యద ప్రబంధం -డా.సత్య శ్రీనివాస్



**గుడివాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** భక్తితత్వం సమానత్వ భావనలను సమాజానికి ప్రబోధించిన విశిష్ట ప్రబంధమే ఆంధ్ర భోజుడు విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణ దేవరాయలు రచించిన ఆముక్త మాల్యద అని విజయవాడ పి.బి సిద్ధార్థ కళాశాల తెలుగు ఆచార్యులు డా.సత్య శ్రీనివాస్ అభివర్ణించారు. భారతీయ సమితి ఆధ్వర్యంలో స్థానిక పి.వి.నరసింహారావు కళ్యాణ మండపం (ఎన్జిఓ హోమ్)లో "ఆముక్తమాల్యద-సాహితీ విలువలు" అనే అంశంపై ఆయన ప్రసంగించారు. 15వ శతాబ్దంలోనే రాయలు తాను రచించిన ఈ ప్రౌఢ గ్రంథంలో సమాజానికి దశ దిశ నిర్దేశం చేసినట్లు తేటతెల్లమైందని అన్నారు. ర్సాహిత్యానికి తన పాలనలో అజేయుడుగా నిలిచి విజయనగర సామ్రాజ్యాన్ని విస్తరించడంతో పాటు సాహిత్యానికి పెద్ద పీట వేసి అష్ట దిగ్గజ కవి పండితులను ఏర్పాటు చేసి తాను సాహితీ పోషకుడనని నిరూపించుకున్నాడని అన్నాడు. దాదాపు ఐదు వందల సంవత్సరాల క్రితం కృష్ణానది ఒడ్డున శ్రీకాకుళం గ్రామంలో శ్రీకాకుళాంధ్ర దేవుని ఆలయ ప్రాంగణంలో ఈ రచనకు శ్రీకారం చుట్టడం తెలుగువారికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్ష, కార్యదర్శులు డి.ఆర్.బి ప్రసాద్, మోకా మాధవరావు, విశ్రాంత మండల అభివృద్ధి అధికారి కంచనపల్లి కృష్ణ మోహన్, ఎన్జీజీవో యూనిట్ సెక్రటరీ జి రాజేంద్రప్రసాద్, భారతీ సమితి బాధ్యులు జన్ను చిరంజీవిరావు, కె ఎస్ అప్పారావు, వంగా వంశీ, సత్యనారాయణ బాబు, చోడవరపు రూప, అవిర్నేని వెంకటేశ్వరరావు, గాంధీబాబు తుమ్మోజు రామ లక్ష్మణాచార్యులు మరియు నరహరిశెట్టి ప్రసాద్ గోపిరెడ్డి, పిన్నమనేని వేణు గోపాలరావు, ముందూరు సాయిలక్ష్మీ, ప్రసన్న కుమారి, శకుంతల, మాలియాద్రి, లంకా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దావోస్ పర్యటనతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తథ్యం

● స్వర్ణాంధ్ర -2047 సాధనకు ఇది తొలి మెట్టు:

● రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం,జనవరి 27 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బృందం నాలుగు రోజులపాటు దావోస్ విస్తృత పర్యటనల ద్వారా రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.భారీ పెట్టుబడులు ఆకర్షణ, స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా చేపట్టిన ఈ పర్యటనతో దిగ్గజ పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రకు తరలి వస్తారని మంత్రి సుభాష్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచి,రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై సుదీర్ఘ చర్చలు జరిగిన నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి చెందటం ఖాయమని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. దావోస్ లో వివిధ వాణిజ్య రంగాలకు చెందిన 15 దిగ్గజ కంపెనీలుతో జరిగిన చర్చలు ఫలప్రదం కానున్నాయని అన్నారు. ప్రపంచ దిగ్గజ సంస్థలైన స్విస్ మెన్, ఓర్లీ కాన్, ఆంగ్స్ ఫిస్టర్, స్విస్ టెక్స్ టైల్స్ సీఈఓ లతోనూ, రవాణా రంగంలో గుర్తింపు పొందిన మెర్సక్ సంస్థ,డేటా సెంటర్లు, హిస్కో కంపెనీ,దక్షిణ కొరియాకు చెందిన ఎల్జి కమ్,కాల్స్ బర్గ్ గ్రూప్, ఆర్స బార్ మిట్టల్ గ్రూపు, గూగుల్ క్లౌడ్,పెట్రోనస్, పెప్సికో, హిందుస్థాన్ యూనిలీవర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్, బిసి వరల్డ్ ప్రతినిధులతోనూ జరిపిన సుదీర్ఘ చర్చలు సఫలీకృతం కాగలవని మంత్రి సుభాష్ అన్నారు.ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ తో జరిగిన చర్చలు కొత్త పెట్టుబడులు వచ్చేందుకు మార్గం సరళతరమైందన్నారు. కొత్త పారిశ్రామిక విధానాల్లో సౌలభ్యత, రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఇచ్చే ప్రోత్సాహాలు తదితర వెసులుబాటు సౌకర్యాలు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వస్తాయని మంత్రి సుభాష్ వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం,నిరుద్యోగ నిర్మూలన లక్ష్యంగా అలుపెరగని కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ కు మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం పారిశ్రామిక అభివృద్ధి -ఎమ్మెల్యే కాగిత



**కృత్తివెన్ను,జనవరి 27 (వార్తాప్రభ) :** సోమవారం ఉదయం కృత్తివెన్నులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశం లో పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి ఒక్క కూటమి ప్రభుత్వం తోనే సాధ్యపడుతుందని వ్యాఖ్యానించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ తమ దావోస్ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారనీ పారిశ్రామిక అభివృద్ధికి ఏపీ దిక్సూచిగా ఉండి తీరుతుందని ఆ దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన వ్యవస్థల్లో పారిశ్రామిక రంగం ముఖ్యమైనదిగా గుర్తుచేస్తూ ఈ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి వచ్చిన కంపెనీలను వెనక్కి పంపించి పెట్టుబడుల ద్వారా రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని కాళ్లదన్ని రాష్ట్రాన్ని అధోగతికి తీసుకొచ్చారని వైసీపీ ప్రభుత్వ పాలనను ఎద్దేవా చేశారు ఎన్నికల హామీల్లో ఇచ్చిన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఒక్కొక్కటిగా అన్ని హామీలను నెరవేర్చి తీరుతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసిరావు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి కూనసాని చిన్న బంగారాజు టీ ఏసుబాబు చెన్నకేసువా తదితరులు మండలస్థాయి కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఉత్తమ వైద్యసేవలలో అపోలో.. గణతంత్ర పురస్కారం ప్రదానం..



**కాకినాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** ఆరోగ్య వైద్య విభాగంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను కాకినాడ అపోలో ఆసుపత్రికి పురస్కారం లభించింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి ఉభయగోదావరి జిల్లాల్లో ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నందుకు పురస్కారం లభించింది. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి చేతుల మీదుగా అపోలో యూనిట్ సీఈవో ఐ. వి.రమణ అందుకున్నారు.సీఈఓ రమణను పలువురు అభినందించారు.

# దివ్యాంగుల మధ్య సుప్రజ జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్,జనవరి 27 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి దివ్యాంగుల పాఠశాలలో సోమవారం వెనిగెళ్ళ సుప్రజ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.. బాపుల పాడు మారుతీ నగర్ కు చెందిన వెనిగెళ్ళ ఫణి, సుధారాణి దంపతులు తమ కుమార్తె పుట్టినరోజుని దివ్యాంగుల నడుమ జరపాలని నిర్ణయించారు. సోమవారం సాయంత్రం ఆశాజ్యోతి పాఠశాలకు వెళ్ళి అక్కడి విద్యార్థులకు మిఠాయిలు పంచి, అనంతరం విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మరీదు వెంకటస్వామి, మరీధు మాధవీలత సుప్రజకు శుభాకాంక్షలు తెలిపారు.



సోమవారం ఉదయం మచిలీపట్నం కలెక్టరేట్లో స్పందన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న బైండ్ల కులస్తులు అందరికీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం కోసం ఎమ్మార్వోలు అందర్నీ ఆదేశించమని కోరుతూ జాయింట్ కలెక్టర్ గీతాంజలి గారికి వినతి పత్రం ఇస్తున్న కృష్ణా జిల్లా బైండ్ల సంఘం అధ్యక్షుడు నిడుమోలు పెద్దిరాజులు (పోస్టల్ రాజు)..
**గుడివాడ,జనవరి 27 (వార్తాప్రభ) :**



ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యంకు పలువురు శుభాకాంక్షలు.. : గణతంత్రదినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డికె బాలాజీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న గుడివాడ రెవెన్యూ డివిజనల్ అధికారి జి. బాలసుబ్రహ్మణ్యంను పలువురు అభినందించారు. నవభారత్ ఖాదీస్టోర్స్ ప్రోప్రయిటర్ సయ్యద్ గఫార్, కెడివిఎన్ శ్రీనివాస్, కొత్త సుబ్బారావు తదితరులు ఆర్డీవోను అభినందించిన వారిలో ఉన్నారు.
**గుడివాడ,జనవరి 27 (వార్తాప్రభ) :**



గుడివాడ మార్కెట్ యార్డు చైర్మన్ కేటాయించాలని మంత్రి అచ్చంనాయుడిని కోరినా బొడ్డు దంపతులు : గుడివాడ మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని బి.సి.లమైన మాకు కేటాయించాలని మాజీ కౌన్సిలర్ బొడ్డు శివశ్రీ, నారాయణ లు సోమవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్ మోహన్నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరపు అచ్చంనాయుడు క్యాంపు కార్యాలయంలో కలసి వినతి పత్రాలను అందజేశారు.
**గుడివాడ,జనవరి 27 (వార్తాప్రభ) :**

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# పేదల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతను ఇస్తున్నాం- మంత్రి కొలుసు పార్థసారథి

● ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 16 మందికి రూ. 6. 55 లక్షల ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**ఏలూరు/నూజివీడు,జనవరి 27 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని పేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యను ఇస్తున్నదని , ప్రతీ పేదవాడికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడులో క్యాంపు కార్యాలయంలో సోమవారం 16 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 6. 55 లక్షల రూపాయల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతీ పేదవాడికి తమ ప్రభుత్వం అండగా ఉంది ఆదుకుంటుందన్నారు. ప్రమాదాలు, అనారోగ్యం కారణంగా వైద్య చికిత్సలు చేయించుకున్న నిరుపేదలకు సంబంధిత వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందిస్తున్నామన్నారు. నూజివీడు మండలంలో 8 మంది కి 4 లక్షల రూపాయలు, చాట్రాయి మండలంలో 6 గురికి 2. 16 లక్షలు, ఆగిరిపల్లిలో ఇద్దరికీ 57 వేల రూపాయలు చొప్పున అందించడం జరిగిందన్నారు. స్థానిక ప్రముఖులు అక్కినేని చందు,ముసునూరు రాజాబాబు, కాపా శ్రీనివాసరావు, పల్లి నాగరాజు, గొల్లి లక్ష్మీదేవి, శివలక్ష్మి, నాగమణి, పాశం నాగబాబు, ప్రభృతులు, పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన



**జగ్గయ్యపేట,జనవరి 27 (వార్తాప్రభ) :** న్యాయవాదిపై పెట్టిన కేసును ఎత్తివేయాలని కోరుతూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీసుల దహనకాండక నిరసనగా న్యాయవాదులు విధులు బహిష్కరించి రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నపాగ సుందర రావు మాట్లాడుతూ మా న్యాయవాదిపై తప్పుడు కేసులు పెట్టిన వారికి వత్తాజ్ పలుకుతూ న్యాయవాది ప్రమేయం లేకుండా ఉన్నా కూడా ఏ వన్ ముద్దాయిగా చేర్చి పిటిషన్ ఇచ్చిన గంటలోనే కేసు నమోదు చేయటం ఏంటని ప్రశ్నించారు. న్యాయవాదిపై పెట్టిన కేసు ఎత్తివేసే వరకు జిల్లా వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వత్సవాలు ఎస్ఐ పెట్టిన కేసును రూపుమాపాలని కోరారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వెంకటరామయ్య, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, గోనెల వెంకటేశ్వర్లు, దామాల సంతోష్, ప్రపోల్ల శ్రీకాంత్, ధనుంజయుడు, అన్నపాక కాంతారావు, ఆంజనేయులు, కృష్ణయ్య, జూనియర్ న్యాయవాదులు గంటా కృష్ణంరాజు, డివి కృష్ణ, జగ్జీవన్ రావ్, అశోక్, ప్రతాపరెడ్డి, శ్రీధర్, రాజశేఖర్, శ్రీనివాసరావు, నరేష్, కరిసే రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# భరణి ప్రింటర్స్ అధినేత దివంగత చీపుళ్ళ నాగేశ్వరరావు సేవలు ఆదర్శనీయం

**విజయవాడ పశ్చిమ,జనవరి 27 (వార్తాప్రభ) :** విజయవాడ నగరంలో ముద్రణా రంగంలో తనదైన ముద్ర వేసుకున్న భరణి ప్రింటర్స్ అధినేత దివంగత చీపుళ్ళ నాగేశ్వరరావు సేవలు ఆదర్శనీయమని పలువురు వక్తలు కొనియాడారు. సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న సాయి అమరావతి హైట్స్ లో సోమవారం నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయన బంధు మిత్రులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన ముద్రణ రంగంలో చేసిన చేవలు నెమరు వేసుకొన్నారు. విజయవాడ ప్రింటర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారుని హోదాలో నగరంలో ప్రింటింగ్ నిర్వాహకులకు ఆయన ఇచ్చిన అమూల్యమైన సలహాలు సూచనలు ఎందరికో మార్గదర్శంగా పని చేశాయని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివంగత నాగేశ్వరరావు సతీమణి నాగమణి, కుమారులు దూండి, హేమసుందర్,కృష్ణ మోహన, సాయి అమరావతి హైట్స్ ప్రెసిడెంట్ వాండ్రాసి సూర్యప్రకాశరావు, వైస్ ప్రెసిడెంట్ కనిశెట్టి రమేష్ బాబు, సెక్రటరీ ఇమ్మంది ఉమాశంకర్, కమిటీ సభ్యులు మాకేష్, విఘ్నేష్ హైట్స్ ప్రతినిధి ఎమ్ శ్రీనివాసరావు, అస్త్ర అపార్ట్మెంట్ ప్రతినిధి యేమినేని వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల విలువలను కాపాడండి

● బోర్ల వద్ద జర్నలిస్టుల పేర్లు చెప్పే వారిపై చర్యలు తీసుకోవాలి ● వత్తాసు పలుకుతున్న రెవిన్యూ సిబ్బందిపై దృష్టి పెట్టండి ● తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన కూకట్పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు

● మా దృష్టికి వస్తే కేసులు నమోదు చేస్తాం: తహసీల్దార్ స్వామి

**కూకట్పల్లి,జనవరి 27 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల విలువలు దిగజార్చే విధంగా వ్యవహరిస్తున్న వారి పట్ల చర్యలు తీసుకోవాలని కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధి బృందం మండల తహసీల్దార్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం కేపీహెచ్బీ కాలనీలోని మండల తహసిల్దార్ స్వామి నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ బోర్లు వేసే దగ్గర కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. జర్నలిస్టుల పేరుతో సామాన్యులను బెదిరించడమే కాకుండా ఉన్నతాధికారులకు కూడా ఫోన్లు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. ఇది సరైన చర్యలు కావనివారు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పేరు చెప్పుకొని బెదిరింపులకు పాల్పడుతున్న వారికి కొందరు రెవెన్యూ సిబ్బంది కూడా వత్తాసు పలుకుతున్నారని ఫిర్యాదు చేశారు. సామాన్యులను ఇబ్బందుల గురిచేయడంలో జర్నలిస్టుల ముసుగులో ఉన్నవారికి వత్తాసు పలుకుతున్న రెవిన్యూ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నానాటికి దిగజారిపోతున్న జర్నలిస్టుల విలువలను కాపాడటంలో మండల మేజిస్ట్రేట్ గా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అడ్డదిడ్డంగా ఫోన్లు చేస్తూ ఇబ్బందుల గురి చేస్తున్న వారిపై కూడా కేసులు నమోదు చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన తహసిల్దార్ స్వామి నాయక్ జర్నలిస్టుల సంఘాలు తీసుకుని నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కొందరు చేస్తున్న తప్పుడు పనుల తో నిజమైన జర్నలిస్టులకు విలువ లేకుండా పోతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. జర్నలిస్టులు అందరు కలిసి తీసుకున్న నిర్ణయం మంచి పరిణామాలకు దారి తీస్తుందన్నారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నటువంటి తమ సిబ్బంది పై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, సంఘం రాష్ట్ర నాయకులు దయసాగర్, నిమ్మల శ్రీనివాస్, లక్ష్మణ్ కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం ఏ కరీం, ఉపాధ్యక్షులు బంటు ప్రవీణ్, జర్నలిస్టుల సంఘం నాయకులు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గంగరాజు, చంద్ర,సదా మహేష్, మాణిక్య రెడ్డి, నాగరాజు, హరిబాబు,సాగర్ రెడ్డి,హరి, పవన్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నామినేటెడ్ పదవుల పంపకంపై జనసేన నాయకులు అసంతృప్తి..

● కలిదిండి మండలంలో జనసేనకు నిజంగా ప్రాధాన్యత లేదా?

● కూటమిలో టిడిపికి 80 శాతం, జనసేనకు 15 శాతం బిజెపికి5 శాతం అలా జరుగుతుందా?

**కలిదిండి,జనవరి 27 (వార్తాప్రభ) :** కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం, జనసేన నాయకులు కలిదిండి మండలంలో నామినేటెడ్ పదవులు పంపకంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తుంది. కూటమిలో లెక్క ప్రకారం తెలుగుదేశం పార్టీకి 80 శాతం నామినేటెడ్ పదవులు, జనసేన పార్టీకి 15 శాతం నామినేటెడ్ పదవులు, బిజెపికి ఐదు శాతం నానేటెడ్ పోస్టు అయితే కలిదిండి మండలంలో జనసేన పార్టీ నాయకులకు నిజంగా ప్రాధాన్యత లేదా సోషల్ మీడియాలో వస్తున్నట్లు జనసేన పార్టీకి తగిన ప్రాధాన్యత ఇవ్వటం లేదా అనేది తెలియాల్సి ఉంది. అధినేత మాటకు కట్టుబడి కార్యకర్తలు, నాయకులు మౌనవహిస్తున్నారా, మండలంలో రాష్ట్రస్థాయి పదవులు రెండు తెలుగుదేశం పార్టీకి కేటాయించడం, అదేవిధంగా కలిదిండి మండలంలో నీటి సంఘాల అధ్యక్షులు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి 10 బిజెపికి రెండు కేటాయించారు. కలిదిండి మండలంలో నీటి సంఘాల డిసి చైర్మన్లు తెలుగుదేశం పార్టీకి ఒకటి బిజెపికి,ఒకటి కేటాయించారు. జనసేన పార్టీకి ఎక్కడ ప్రాధాన్యత ఇవ్వడం లేదని జనసేన నాయకులు వాపోతున్నారు. 10 సంవత్సరాల నుండి జనసేన పార్టీని నమ్ముకుని జనసేన అధినేతలను నమ్ముకుని పార్టీకి సేవ చేస్తున్నామని, కేవలం జనసేన పార్టీ ఎలక్షన్లకి, కూటమి మీటింగులకు మాత్రమే పరిమితమైంది అని జనసేన పార్టీకి దక్కల్సిన పదవులు కేటాయించాలని,జనసేన పార్టీ కొంతమంది నాయకులు సోషల్ మీడియా ద్వారా తమ అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ జనసేనకు కేటాయించాలని కొంతమంది అభిప్రాయాన్ని వెల్లడించారు.



# రాజ్యాంగాన్ని పరిరక్షించేది కేవలం బీజేపీ ప్రభుత్వం మాత్రమే

● బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్.




**కూకట్పల్లి,జనవరి 27 (వార్తాప్రభ) :** భారత సంవిధాన దివాస్ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ నేతృత్వంలో అసెంబ్లీ కన్వీనర్ రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జి సురేంద్ర శర్మతో కలిసి రాజ్యాంగ రక్షణ ర్యాలీ చేపట్టి మహంకాళి నగర్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రారంభించి, ఎల్లమ్మబండ, ఆల్విన్ కాలనీలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో భారత రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ అణువణున అవమానపరిచిందన్నారు. అధికారం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికార దాహం కోసం దళిత బడుగు బలహీన వర్గాలను మోసం చేయడం కోసం మరొకసారి రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని తిరుగుతున్నారని దుయ్యబట్టారు. కానీ బీజేపి ప్రభుత్వ హాయంలో బాబా సాహెబ్ అంబేద్కర్ కు భారతరత్నతో సత్కరించి పార్లమెంటులో నిలువెత్తు విగ్రహాన్ని పెట్టి అంబేద్కర్ ఆశించిన ప్రజాస్వామ్యాన్ని సాధించడమే లక్ష్యంగా నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో నేడు దళిత బహుజనులు భారతీయ జనతా పార్టీ వైపు నిలబడుతున్నారన్నారు. దళితుల అభ్యున్నతి కోసం మాదిగ రిజర్వేషన్ల కోసం పోరాటం చేసి సాధించిన మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం హర్షనీయమన్నారు. మరోసారి మోడీ ప్రభుత్వం దళితులకు పెద్దపీట వేస్తుందనడానికి మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ ఇవ్వడమే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఒక్కంటి దయాకర్, ప్రియాంక, కోమలి నాయక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, హరి ప్రసాద్, సందీప్, సాయి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, నరేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కేశవరావు, నర్సింగ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎత్తరి రమేష్, శ్యామ్, విజయ్, మణి, సురేష్, చాందు,రాహుల్,శ్రీను,చందు, శ్రీనాథ్,సునీల్, అనిల్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా నందీశ్వరుడి అభిషేక కార్యక్రమం



**సంగం,జనవరి 27 (వార్తాప్రభ) :** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం మండల కేంద్రం లోని శ్రీ కామాక్షీదేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయం లో నందీశ్వరుడి కి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి సుగంధ ద్రవ్యాలతో అత్యంత వైభవంగా అభిషేకాలు నిర్వహించారు. నందీశ్వరుడి కి అభిషేకాల కార్యక్రమం నిర్వహించడం తో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలను తిలకించారు. అనంతరం స్వామి అమ్మవార్ల పల్లకీ సేవ ను నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# పెడన జనసేన లో చేరికలు



**పెడన,జనవరి 27 (వార్తాప్రభ) :** నియోజవర్గం వైస్సార్సీపీ నుంచి సోమ వారం జనసేన పార్టీ లోకి చేరికలు జరిగాయి. పెడన నియోజవర్గం వివిధ మండలాలు నుంచి నాయకులు కార్యకర్తలు మచిలీపట్నం గెస్ట్ హౌస్ నందు మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాల శౌరి సమక్షంలో పెడన మండలం లంకల కలవగుంట గ్రామం నుంచి మద్దాల నాగరాజు చెవేంద్ర వుచుల వీర వెంకట రావు లింగం శివయ్య మండే నాగరాజు పంచాయత్ వర్డ్ మెంబర్స్ బంటుమిల్లి మండలం మలపరాజు గూడెం సర్పంచ్ దోసనపుడి అవతారం మలేశ్వరం మాజీ ఎంపిటీసీ కందుల నాగేశ్వర రావు కృత్తివెను మండలం సీతనపల్లి గ్రామం నుండి గరికిముక్కు విజయ రాజు గరికిముక్కు శ్రీ కాంత్ నిడమర్రు గ్రామం నుండి ఎలికట్ల శ్రీ రామ్ చంద్ర మూర్తి వర్ల గొంది తిప్పనుండి తిరుమణి ఏడుకొండలు మరియు వివిధ వర్గాలు నుంచి వైస్సార్సీపీ కార్యకర్తలు నాయకులు జనసేన పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు పంచకర్ల సురేష్ బాబు నల్లమోతు రఘురామ్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి విడుదల రజినీని కలిసిన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు..



**ముదినేపల్లి,జనవరి 27 (వార్తాప్రభ) :** ఈరోజు మాజీ మంత్రి విడదల రజిని ని చిలకలూరిపేటలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ & ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొర్ణ వెంకట నారాయణ ముదిరాజ్ ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షుడు కోమటి విష్ణువర్ధన్ ముదిరాజ్ ,మరియు ముదిరాజ్ రాష్ట్ర నేతలు

# ప్రజా సమస్యలపై బిజెపి నాయకుల ఆవేదన



**చేజర్ల,జనవరి 27 (వార్తాప్రభ) :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలోని పలు ప్రజా సమస్యలపై బిజెపి నాయకులు సోమవారం చేజర్ల తహశీల్దారు కార్యాలయం ఎదుట పాత్రికేయుల సమావేశం లో మాట్లాడారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ బిజెపి నేత కుంకు బాలయ్య నాయుడు మాట్లాడుతూ మండలంలో ప్రజా పాలన గాడిద తప్పిందని అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించటం లేదని ఆవేదన వ్యక్త పరిచారు. ఫిర్యాదుదారు లు ఒకటికి పలుమార్లు దరఖాస్తు చేసుకున్న సమస్య పరిష్కారం కావడం లేదని ఇది ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో కార్యాలయాలు చెట్టు కూర్చుని ధర్నా చేసేందుకు సిద్ధమని తెలిపారు. రెవెన్యూ సమస్యలు కనీస పరిష్కారం చెప్పటం లేదని స్థానిక తహశీల్దారు పై మండిపడ్డారు. జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మేము ఉన్నా బిజెపి ఇచ్చే ఏ అర్జీనీ కూడా పరిశీలించడం లేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అర్హత కలిగిన వారికి ఇల్లు కట్టుకునేందుకు అవకాశం కల్పిస్తే అర్హత ఉన్న పేర్లు పెట్టిన కూడా కనీసం పరిశీలన కూడా చేయకుండా ఆ పేర్లు తీసివేయడం పై సమాధానం చెప్పాలని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ఉన్నా పనులు జరగట్లేదని ఆవేదన వ్యక్త పరిచారు. మండలంలోని పలు రెవిన్యూ సమస్యలు పరిష్కారం చూపడం లేదని స్థానిక తహశీల్దారుపై భారతీయ జనతా పార్టీ నేతలు ఆవేదన వ్యక్త పరిచారు.

# 22ఏ నిషేధిత జాబితా నుంచి మా భూములు తొలగించండి..

**కోడూరు, జనవరి 27 (వార్తాప్రభ) :** 22ఏ నిషేదిత జాబితా నుంచి తమ భూములు తొలగించాలని రైతులు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాల సౌరిని కోరారు. సోమవారం ఘంట సాల మండలం యండకుదురు గ్రామానికి వచ్చిన ఎంపీని రైతులు కలిసి వినత పత్రం అందజేశారు. 352 ఎకరాల గయ్యాళి భూములను 22ఏ జాబితాలో చేర్చడం మూలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని రైతులు ఎంపీని కోరారు.



# ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ చొరవతో గ్రామాల్లో అభివృద్ధి వేగవంతం..

● వీరవల్లీ సర్పంచ్ పిల్లా అనితా రామారావు..



**హనుమాన్ జంక్షన్,జనవరి 27 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి ఆర్ పి హెచ్ కాలనీలో అంతర్గత రహదారులు నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి.. ప్రత్యేక పూజలు చేసి సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ విచ్చేసిన ప్రముఖులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 6 నెలలు లోపే గ్రామాల్లో ఎన్నో ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న రోడ్లు అన్ని సిమెంట్ రోడ్లు గా మార్చి ప్రజలు నడిచేందు అందంగా ముస్తాబు చేశారని తెలిపారు.. ముఖ్యంగా గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పన రహదారులు నిర్మాణాల సమస్య గురించి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే చొరవ తీసుకుని అయన సంబంధిత అధికారులతో మాట్లాడి రహదారులు నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసేలా కృషి చేశారని కొనియాడారు.. ఈకార్యక్రమంలో సర్పంచ్ పిల్లా అనితా రామారావు , ఉపసర్పంచ్ లంక అజయ్ ఎంపిటీసీ అమృతపల్లి సూర్యనారాయణ, తెలుగు యువత కార్యదర్శి మండాది రవీంద్ర, ఎంపిటీసీ దూసరి నిర్మల, వార్డ మెంబర్ దూసరి రంగమ్మ, పిల్లా అదృష్టరావు, బూత్ ఇంచార్జి డి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని.సాంబశివరావు ని,సీపీఐ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ కార్యదర్శి వీర్ల ప్రకాష్ రావుని తెలంగాణ రవాణా మరియు బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ లోని తన నివాసంలో బోజనానికి ఆహ్వానించి శాలువాతో సత్కరించిన చిత్రం
-హైదరాబాద్, జనవరి 27 (వార్తాప్రభ) :

# ఐదు వందల పశువులకు ఉచిత వైద్య సేవలు



**పెడన,జనవరి 27 (వార్తాప్రభ) :** పశుసంవర్ధక శాఖ అధ్వర్యం లో సోమవరం పెద్ద కరగ్రహారం గ్రామం లో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాలలో పశువులకు ఉచిత వైద్య సేవలు అందించారు. పెద్ద కరగ్రహారం లో నిర్వహించిన ఉచ్చిత పశు వైద్య శిబిరన్ని గ్రామ టీడీపీ ఇంచార్జ్ బత్తిన నాగరాజు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంబించారు. ఈ కార్యక్రమం లో 300 గొర్రెలకు నట్టల నివారణ మందు 40 దుడాలకు నట్టల నివారణ మందు 120 పశువులకు నట్టల నివారణ మందు 4 క్రుత్రీమ గర్భధారణలు 10 తిరగబోర్లె పశువులకు 15 పశువులకు సాధరణ వైద్య చికిత్సలు అందించుట జరిగినది మొత్తము 40మంధి పాడి రైతులు ఈ వైద్య శిబిరాన్ని సధ్వినియోగం చేస్కునట్లు మండల పశువైద్య అధికారి డా. దీపక్ దానియల్ తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ వి రామారావు ముక్కు వీరబాబు ఈశ్వరమ్మ. రంజిత గ్లోరీ పశు వైద్య సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు